
# మనం
## అనంతపురం / శ్రీ సత్యసాయి జిల్లా
గురువారం - 31 - జూలై - 2025 : పేజీలు 12


### వాల్మీకి మహర్షికి ఘన నివాళులు అర్పించిన మంత్రి కొలుసు పార్థసారధి, ఎమ్మెల్యే అమిలినేని



మిగతా 2లో

### హైదరాబాద్-బెంగుళూరు జాతీయ రహదారిని విస్తరించాలి



మిగతా 2లో

## మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అమలు చేస్తాం..

- అన్నదాత సుఖీభవ క్రింద రు. 20 వేలు అందిస్తాం..
- చాపిరిలో "సుపరిపాలనలో తొలి అడుగు"లో
- రాష్ట్ర గృహనిర్మాణ, ఐఅండ్‌పిఆర్ శాఖల మంత్రి కొలుసు పార్థసారథి



**అనంతపురం, జులై 30 మనంన్యూస్ ప్రతినిధి :** అన్నదాత సుఖీభవ క్రింద రైతులకు రు. 20వేల చొప్పున అందిస్తామని, ఆగష్టు 15 నుండి మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పిస్తామని రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధ శాఖల మంత్రి కొలుసు పార్థసారధి హామీ ఇచ్చారు. బుధవారం కళ్యాణదుర్గం అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలోని చాపిరి గ్రామంలో నిర్వహించిన "సుపరిపాలనలో తొలి అడుగు - ఇంటింటికీ టి.డి.పి." కార్యక్రమంలో మంత్రి కొలుసు పార్థసారథి, స్థానిక ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు, తదితరులు పాల్గొన్నారు. గ్రామంలో ముందుగా మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి మంత్రి, ఎమ్మెల్యే, తదితరులు నివాళులు అర్పించారు. అనంతరం వాల్మీకి మహర్షి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా గ్రామంలో ఇంటింటికి తిరిగి ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాల గురించి మంత్రి, ఎమ్మెల్యేలు ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా మంత్రి కొలుసు పార్థసారథి మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేని విధంగా తెలుగు దేశం పార్టీకి 164 సీట్లు ఇచ్చి తమను ఆదరించిన ప్రజలందరికీ ధన్యవాదాలు తెలిపారు. ఈ విజయం తమ బాధ్యతను మరింత పెంచాయన్నారు. గత ప్రభుత్వంలో గొప్పగా సంక్షేమ పథకాలు అమలు చేశామని చెప్పుకుంటున్నారని, కానీ గమనిస్తే అధికారంలోకి

మిగతా 2లో

# 'ఛీ'కెన్ సెంటర్లు

*అనంతపురం జిల్లా కేంద్రంలోని బళ్లారి బైపాస్ లో ఉన్న ఒక ప్రముఖ చికెన్ సెంటర్ లో చికెన్ కాట్టే వ్యక్తుల వద్ద చిన్న నీటి టబ్ ఉంది. అక్కడ నాలుగు లేదా ఐదు మంది చికెన్ కాడుతూ ఉంటారు. వీరితో పాటు చికెన్ సెంటర్ లోపల మరి కొంత మంది కోళ్లకు బొచ్చు తొలగించేందుకు, మరి కొంతమంది వారికి సహకరించడం కోసం ఉన్నారు. వీరితోపాటు ఆ చికెన్ సెంటర్లో కుక్కలు కూడా ఉన్నాయి. వీరందరికీ చికెన్ కాట్టే క్రమంలో నీరు అవసరం పడుతూ ఉంటుంది. డబ్బు లో ఉంచిన నీటిని కుక్కలు తాగుతూ ఉంటాయి. అదే నీటిని చికెన్ కాట్టేవారు చేతులు కడుక్కోవడం, ఆ చేతులతోనే చికెన్ కాట్టడం చేస్తున్నారు. వినియోగదారులను మాత్రం క్వాలిటీ చికెన్ పేరుతో మోసం చేస్తున్నారు. చికెన్ సెంటర్లలో పరిశుభ్రత లోపించిన అధికారులు మాత్రం అటువైపు కన్నెత్తి చూడడం లేదనే ఆరోపణలు ఉన్నాయి. అనంతపురం నగరం తోపాటు శివారులో ఉన్న ప్రముఖ చికెన్ సెంటర్లలో శుభ్రత లోపించడం, నాణ్యతలేని చికెన్ పై పాఠకులకు 'మనం' వరుస కథనాలతో ప్రయోజనం చేకూర్చే ప్రయత్నం చేయబోతోంది.*



- ✦ శుభ్రత పాటించని చికెన్ సెంటర్ల నిర్వాహకులు
- ✦ వినియోగదారుల కంట పడకుండా విక్రయాలు
- ✦ అపరిశుభ్రత ప్రాంతాల నుంచి ప్రైవేట్ కాలేజీలు, స్కూళ్ల హాస్టళ్లకు నిత్యం సరఫరా అవుతున్న టన్నుల చికెన్
- ✦ చికెన్ సెంటర్ల వైపు కన్నెత్తి చూడని అధికారులు

**అనంతపురం జూలై 30 మనం న్యూస్ :** అనంతపురం పట్టణంలోని ప్రముఖ చికెన్ సెంటర్లుగా చెబుకుంటున్న ఎక్కువ చోట్ల శుభ్రత లోపించింది. చికెన్ సెంటర్ ల లోపల అపరిశుభ్రత ఉన్నప్పటికీ బయట మాత్రం వినియోగదారుల కంటపడకుండా నిర్వాహకులు జాగ్రత్తలు పాటిస్తున్నారు. కొన్ని చికెన్ సెంటర్ ల నుంచి అనంతపురం నగరం తో పాటు చుట్టుపక్కల ఉన్న ప్రైవేటు కళాశాలలు పాఠశాలలకు నిత్యం టన్నుల చికెన్ సరఫరా చేస్తున్నారు. కళాశాల, పాఠశాలల నుంచి చికెన్ సరఫరా ఒత్పందం కుదుర్చుకున్న నిర్వాహకులు అపరిశుభ్రమైన ప్రదేశంలో చికెన్ కొడుతూ కళాశాలల, పాఠశాలలకు సరఫరా చేస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. చికెన్ సెంటర్లలో పరిశుభ్రత పాటించకుండా ఉన్నప్పటికీ పంచాయితీ, మున్సిపల్, వైద్య ఆరోగ్యశాఖ అధికారులు అటువైపు కన్నెత్తి చూడడం లేదనే విమర్శలు ఉన్నాయి. విద్యార్థులు, పట్టణ ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకొని చికెన్ సెంటర్లలో పరిశుభ్రత పాటించే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. మాంస ప్రియులు సైతం చికెన్ సెంటర్ల లోపల నెలకొన్న

మిగతా 2లో

## పేదరికం లేని సమాజాన్ని ఏర్పాటు చేసే ఉద్దేశమే పి ఫోర్



- పి ఫోర్ కార్యక్రమంలో నాయకులు భాగస్వామ్యం కావడం ఎంతో సంతోషం
- ఆర్థికంగా స్థిరపడిన ప్రతి ఒక్కరూ పి4 కార్యక్రమంలో భాగస్వాములు కావాలని మంత్రి సవితమ్మ పిలుపు

**గోరంట్ల జులై 30 మనంన్యూస్ :** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆలోచనతో, పేదరికం లేని సమాజాన్ని ఏర్పాటు చేసే ఉద్దేశంతోనే రాష్ట్ర ప్రభుత్వం పి 4 (పబ్లిక్ ప్రైవేట్ పీపుల్ భాగస్వామ్యం) కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా చేపట్టిందన్నారు.. అట్టడుగున కుటుంబాలను పైకి తీసుకురావడం పి4 ప్రధాన లక్ష్యమని మంత్రి సవితమ్మ తెలిపారు.. గోరంట్ల మండల కేంద్రంలో మంత్రి సవిత అధికారులతో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు. గోరంట్ల మండలానికి చెందిన పలువురు నాయకులు వ్యాపారస్తులు నిరుపేద కుటుంబాలను దత్తత తీసుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ సందర్భంగా మంత్రి సవితమ్మ మాట్లాడుతూ కొంతమంది పేదలకు ప్రభుత్వ పథకాలు అందుతున్నప్పటికీ కొన్ని ఆర్థిక సమస్యలతో ఇబ్బందులు పడుతున్న తరుణంలో పేదరిక నిర్మూలన ధ్యేయంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పి 4కార్యక్రమాన్ని ప్రవేశపెట్టారు. మండలంలో ఆర్థికంగా స్థిరపడిన ప్రతి ఒక్కరూ, విదేశాలలో ఉండే ఎన్నారైలు పి 4కార్యక్రమంలో భాగస్వాములు కావాలని మంత్రి పిలుపునిచ్చారు.. ఈ సందర్భంగా భాగస్వాములైన నాయకులను మంత్రి సవితమ్మ అభినందించారు. ఆర్డీవో సువర్ణ, డీఎస్పీనర్సింగప్ప, డీపీఓ సమత, ఎంపీడీవో నరేంద్రఎమ్మార్వోమారుతి, మండలనాయకులు కార్య కర్తలు పలువురు వ్యాపారస్తులు పాల్గొన్నారు



## ఆర్థికంగా ఎదగడానికి చేయూతనివ్వండి



**పుట్టపర్తి జూలై, 30 మనం న్యూస్ :** పి4 కార్యక్రమంలో భాగంగా నిరుపేదలకు చేయూతనివ్వాలని జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ జిల్లాలోని వివిధ భారీ పరిశ్రమల యజమానుల ప్రతినిధులకు పిలుపునిచ్చారు. బుధవారం కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ సమావేశమందిరంలోకార్పొరేట్‌సోషల్ రెస్పాన్సిబిలిటీ (సి ఎస్ ఆర్) పై జిల్లాలోని వివిధ భారీ పరిశ్రమల యజమానుల ప్రతినిధులతో సమావేశం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మ కంగా ప్రవేశపెట్టి అమలు చేస్తున్న పి4 కార్యక్రమంలో భాగంగా కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ (సి ఎస్ ఆర్) క్రింద జిల్లాలోని వివిధ భారీ పరిశ్రమల యజమానుల ప్రతినిధులతో బిలో పవర్టి లైన్ క్రింద ఉన్న 20శాతం నిరుపేద ప్రజలకు పి4 కార్యక్రమం ద్వారా ఆర్థికంగా ఎదగడానికి చేయూ తనివ్వాలని అన్నారు. 2029 సంవత్సరం లోపు వారు ఆర్థికంగా బలోపేతం అయ్యేందుకు సహాయ సహకారాలుఅందించాలని కలెక్టర్ అన్నారు. పి4 కార్యక్రమంలో భాగంగా నిరుపేదల అవసరాలను బట్టి సహాయం అందించాలని, కుటుంబాలను దత్తత చేసుకోవాలని, అలాగే వెసులుబాటును చేసుకొని ఒక గ్రామాన్ని కూడా దత్తత తీసుకొని

మిగతా 2లో

# మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అమలు చేస్తాం..



వచ్చాక పెన్షన్‌ని నాలుగు వేలకు పెంచి ఏడాది కాలంలో ఒక్కొక్కరికి 48 వేల రూపాయలు తాము అందజేశామన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ఇంటిలో ఉన్న అందరూ చదువుకుంటున్న పిల్లలకు 15 వేలు రూపాయలు చొప్పున జమ చేశామన్నారు. వచ్చే ఆగస్టు 15న మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అమలు చేస్తున్నామన్నారు. రైతులకు అన్నదాత సుఖీభవ కింద 20 వేల రూపాయలు అందజేసేందుకు చర్యలు చేపట్టామన్నారు. హెచ్.ఎల్.సి కెనాల్‌లో 2,400 క్యూసెక్కుల నీరు ప్రవహించలసి ఉంటే 35 కోట్ల రూపాయల ఖర్చు చేసి మరమ్మతులు చేపట్టి 2,000 క్యూసెక్కుల నీరు ప్రవహించేలా చర్యలు చేపట్టామన్నారు. దీనిని గత ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిందన్నారు. హంద్రీనీవా సృజల స్రవంతికి రూ.3,800 కోట్ల ఖర్చుతో కాలువ వెడల్పు చేసి నీరు అందేలా చర్యలు చేపట్టడం జరిగిందన్నారు. గత ప్రభుత్వం చిల్లి గవ్వ కూడా ఖర్చు పెట్టలేదని విమర్శించారు. బిటిపి కాలువ పనులు పునఃప్రారంభోత్సవం చేసి ఎమ్మెల్యే సొంత నిధులతో పనులు చేపట్టారన్నారు. ఎగువ పెన్నా గేట్ల మరమ్మతులు చేశామన్నారు. పవన విద్యుత్, సౌర విద్యుత్ ను ప్రోత్సహించే విధంగా పలు రాయితీలు అందిస్తూ.. సీమలో పరిశ్రమలు, సోలార్, విండ్ మిల్స్ ఏర్పాటుకు కృషి చేస్తున్నామన్నారు. కొత్త పరిశ్రమల ఏర్పాటుకు గత ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోలేదన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి లోకేష్ లు నిరంతరం శ్రమిస్తూ ప్రజలకు భరోసా కల్పించి, నూతన పరిశ్రమల స్థాపనకు కృషి చేయడం జరుగుతోందన్నారు. తద్వారా నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు పెరుగుతాయన్నారు. సంక్షేమ కార్యక్రమాలు అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి ఇచ్చే కార్యక్రమం చేస్తామన్నారు. గ్రామంలో కొండ మీద ఇళ్లు ఉన్నవారికి కొత్తగా స్థలాలు, ఇళ్లు ఇచ్చేలా చర్యలు తీసుకుంటామన్నారు., కొత్త రేషన్ కార్డులు, అర్హత ఉన్న వారికి కొత్త పెన్షన్లు అందిస్తామన్నారు. గ్రామంలో తప్పకుండా కొత్త ఇళ్లు మంజూరు చేస్తామని మంత్రి పేర్కొన్నారు.ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు మాట్లాడుతూ గత ప్రభుత్వంలో రాష్ట్ర అభివృద్ధి ఎంతో వెనుకబడి పోయిందని, తమ ప్రభుత్వాన్ని గెలిపించిన ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు. చాపిరి గ్రామంలో రాళ్ల గుట్టపై ఉన్నామని ఇళ్లు కావాలని చాలామంది అడుగుతున్నారని, గ్రామంలో రాళ్ళగుట్టపై ఇళ్ల నిర్మాణాలు చేపట్టడానికి చర్యల కొరకు మంత్రిని కోరడమైనదన్నారు. చాపిరి గ్రామానికి దగ్గరలోని చెరువులో మొదట నీరు రావాల్సి ఉందన్నారు.గత వైసిపి ప్రభుత్వ హయాంలో ఎవరూ పట్టించు కోలేదన్నారు. గత ఆరు నెలలుగా తాను ఈ అంశాన్ని అధ్యయనం చేసి చెరువుకు నీరు వచ్చేలా సీఎంతో పాటు సంబంధిత మంత్రి దృష్టికి తీసుకెళ్లి చెరువుకు నీళ్లు వచ్చేలా చర్యలు తీసుకుంటామన్నారు. గ్రామాభివృద్ధికి కృషి చేస్తామన్నారు. ఎస్సీ కాలనీలో డ్రైనేజీ సమస్యపై పరిష్కార చర్యలు తీసుకుంటా మన్నారు. తల్లికి వందనం పథకం కింద ఒక కుటుంబంలోని అందరూ చదువుకుంటున్న పిల్లలకు నిబంధనల మేరకు వారి ఖాతాల్లో డబ్బు జమ చేశామన్నారు. ఇందుకు ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారన్నారు. సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమాన్ని కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తయిన సందర్భంగా సీఎం ఆదేశాల మేరకు ప్రజా ప్రతినిధులు వారి వారి నియోజక వర్గములలో జరిగిన అభివృద్ధిని గడప గడపకు వెళ్ళి ప్రజలకు తెలియ జేస్తున్నారన్నారు.రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సుపరిపాలన అందిస్తున్న అంశాలను వివరిస్తూ, ప్రజా సమస్యలు తెలుసుకుంటూ పరిష్కార దిశగా చర్యలు చేపట్టడం జరుగుతోందని అన్నారు. గ్రామంలో రూ.35 లక్షలు సిసి రోడ్లు కోసం, మాదిరెడ్డిపల్లిలో సిసి రోడ్ల కోసం రూ.20 లక్షలు మంజూరు చేయించామన్నారు. అంతకుముందు దొడగట్ట గ్రామంలో దివంగత ఎన్టీఆర్ విగ్రహానికి మంత్రి, ఎమ్మెల్యే, తదితరులుపూలమాలలువేసిఘన నివాళులు అర్పించారు. కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ లక్ష్మీదేవి, స్థానిక ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.



# హైదరాబాద్-బెంగుళూరు జాతీయ రహదారిని విస్తరించాలి

**– కేంద్ర రోడ్డు రవాణ రహదారుల అభివృద్ధి శాఖ మంత్రి నితిన్ గడ్కారీకి అనంత ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ వినతి**

**అనంతపురం జులై 30 మనం బ్యూరో :** హైదరాబాద్–బెంగళూరు జాతీయ రహదారిని వెంటనే విస్తరించాలని అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ హిందూపురం ఎంపీ బి.కె.పార్థసారథి లు బుధవారం న్యూఢిల్లీలో కేంద్ర రవాణా, రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీని కలసి వినతి పత్రాలు సమర్పించారు.కాగా అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ న్యూఢిల్లీలో కేంద్ర రోడ్డు రవాణా, రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీని మర్యాద పూర్వకంగా కలిసి, అనంతపురం జిల్లాలో అభివృద్ధికి అవసరమైన ప్రధాన రహదారి సమస్యలు,రోడ్డు ప్రమాదాల నివారణ, పరిశ్రమలకు కనెక్టివిటీ పెంచే మార్గాల గురించి వివరంగా చర్చించారు. వాటిపై చర్యలు తీసుకోవాలని కోరారు. హైదరాబాద్–బెంగళూరు జాతీయ రహదారి (ఎన్. హెచ్ –44) విస్తరణకు వెంటనే చర్యలు తీసుకోవాలన్నారు. ఈ రహదారి రెండు రాష్ట్రాలకు ముఖ్యమైన ఐటీ, ఆర్థిక కేంద్రాలను కలుపుతున్నప్పటికీ, ఇప్పటికీ నిర్మాణం ప్రారంభం కాలేదన్నారు. తాను ఎంపీగా ఎన్నికైన ఒక్క ఏడాదిలోనే 60 రోడ్డు ప్రమాదాలు జరిగాయన్నారు.ఇది ఎంతో ఆందోళనకరమని పేర్కొన్నారు. ప్రస్తుత నాలుగు లైన్ల రహదారి తీవ్ర రద్దీని ఎదుర్కోలేక పోతున్నదన్నారు., ప్రమాదాలు, ఆలస్యం, ఇంధన వ్యయం పెరిగిపోతున్నాయని వివరించారు. బ్లాక్ స్పాట్ పరిష్కారం, భద్రత చర్యలు, మొక్కలు నాటే కార్యక్రమం వంటి సహాయక చర్యలు కూడా నిలిచిపోయిన నేపథ్యంలో వెంటనే 6 లైన్ల రోడ్డు విస్తరణ అవసరమన్నారు. ఎక్స్‌ప్రెస్‌వే కూడా అవసరమన్నారు.అనంతపురం జిల్లాలోని సింగనమల క్రాస్ వద్ద వెహికల్ అండర్‌పాస్ నిర్మాణాన్ని తక్షణమే ప్రాజెక్టులో చేర్చాలని కోరారు. ఈ ప్రాంతంలో ట్రాఫిక్ అధికమై ప్రమాదాలకు కేంద్రంగా మారిందని, ఇటీవలి రోజులలో ప్రాణనష్టం కూడా సంభవించిందన్నారు. ఈ ప్రాంతంలో విద్యార్థులు, రైతులు, వృద్ధులు, తదితర జన సంచారం అధికం అయ్యిందన్నారు. రాకపోకలు ఎక్కువ కావడంతో రోడ్డు ప్రమాదాలు కూడా పెరుగు తున్నాయన్నారు. ప్రాజెక్ట్ పూర్తయ్యేలోగా దీనిని చేర్చితే తక్కువ ఖర్చుతో భద్రత కల్పించవచ్చన్నారు. ప్రజల బాగోగుల కోసం దీనిపై చర్యలు తీసుకోవాలని ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ కేంద్ర మంత్రికి విజ్ఞప్తి చేశారు. అదేవిదంగా అనంతపురం జిల్లాలో 7 కీలక రహదారి అభివృద్ధి ప్రాజెక్టులకు కేంద్ర సహకారం కోరుతూ ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ కేంద్ర మంత్రి నితిన్ గడ్కారికి వినతిపత్రం అందజేసారు.ఈ ప్రాజెక్టుల్లో ముఖ్యంగా కర్నూల్ జిల్లా ఎమ్మిగనూరు నుండి అనంతపురం జిల్లాలోని మడకశిర వరకు రహదారి అభివృద్ధి, ఎన్.హెచ్. 544డి రోడ్డును అనంతపురం నుండి చిత్రదుర్గ వరకు పొడిగించాలన్నారు.. ఎన్. హెచ్ –44 లో బ్లాక్‌స్పాట్ పరిష్కారం చేయాలన్నారు. ఎన్.హెచ్ 67లో గుత్తి నుంచి తాడిపత్రి వరకు రోడ్డును పూర్తి చేయాలన్నారు. గుత్తి–ఆదోని – మంత్రాలయం రోడ్డు అభివృద్ధి, నాయనపల్లి నుండి బతలపల్లి మీదుగా ధర్మవరం వరకు రోడ్డును విస్తరించాలన్నారు. అనంతపురం ఈస్ట్ బైపాస్ ద్వారా ఎన్. హెచ్ –544డి నుండి ఎన్.హెచ్ –42 వరకు కనెక్టివిటీని పెంచాలన్నారు. ఈ ప్రాజెక్టులు రైతులు, ఎం.ఎస్.ఎం.ఈ.ఎస్ పరిశ్రమలు, రవాణా అభివృద్ధికి ఎంతో కీలకమని ఎంపీ వివరించారు. యలహంక (బెంగళూరు) నుండి సోమందేపల్లి (ఆంధ్రప్రదేశ్) వరకు ఉన్న 120 కిమీ రహదారిని అభివృద్ధి చేయాలని కేంద్ర మంత్రిని అభ్యర్థించారు. కర్ణాటకలోని దొడ్డబళ్ళాపురం క్విన్ సిటీ టెక్స్‌టైల్, తయారీ పరిశ్రమలకు కేంద్రంగాఉందన్నారు.అలాగేగౌరిబిదనూరు చిన్నతరహా పరిశ్రమల కేంద్రంగా మారుతోందన్నారు.హిందూపురంలో పెద్ద ఎత్తున టెక్స్‌టైల్, ఉక్కు, సిమెంట్ పరిశ్రమలుఉన్నాయన్నారు.పెనుకొండవద్దకియామోటార్స్, బెల్, నాసిన్, వంటి కీలకపరిశ్రమలుఉన్నాయన్నారు.ఈ రహదారి అభివృద్ధితో రవాణా, వాణిజ్యం, ఉపాధి,యాత్రికులకువెసులుబాటువంటి అనేక లాభాలు ఉంటాయని చెప్పారు. ఈ మార్గాన్ని జాతీయ రహదారిగా ప్రకటించాలని కేంద్రాన్ని ఎంపీ కోరారు.



# ‘ఛీ’కెన్ సెంటర్లు

అపరిశుభ్రతపైప్రభుత్వ అధికారులకు ఫిర్యాదు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది. అధికారులుస్పందించిపరిశుభ్రతపాటించనిచికెన్‌సెంటర్‌ల పైన చర్యలు తీసుకోవాలని నగర ప్రజలు కోరుతున్నారు.అనంతపురంనగరంతో పాటు, శివారు ప్రాంతాల్లోఉన్నప్రముఖచికెన్‌సెంటర్లలోనాణ్యతలోపించడం, పరిశుభ్రత పాటించక పోవడంపై‘మనం’వరుసకథనాలనుపాఠకులకు అందించనుంది.

## ఆర్థికంగా ఎదగడానికి చేయూతనివ్వండి

గ్రామ అభివృద్ధికి తోడ్పాటును ఇవ్వాలని అన్నారు. ఈ విషయంపై ఆయా పరిశ్రమలు యజమానులు ముందుకు రావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలోసిపిఓవిజయ్ కుమార్, పరిశ్రమల శాఖ జిఎం నాగరాజా, డిక్కీ జోనల్ ప్రతినిధికోలా వెంకటరమణ, వివిధ భారీ పరిశ్రమల ప్రతినిధులు పాల్గొన్నారు

## వాల్మీకి మహర్షికి ఘన నివాళులు అర్పించిన మంత్రి కొలుసు పార్థసారథి, ఎమ్మెల్యే అమిలినేని

**కళ్యాణదుర్గం. జులై 30 మనంన్యూస్** : రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధ శాఖల మంత్రి కొలుసు పార్థసారథి బుధవారం కళ్యాణదుర్గం పట్టణంలోవాల్మీకి మహర్షి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఎస్.ఆర్.సి ట్రస్ట్ వారి ఆర్థిక సహకారంతో సి.ఎస్.ఆర్ నిధుల ద్వారా రూ.50 లక్షలతో ఏర్పాటు చేయనున్న వాల్మీకి సర్కిల్, బస్టాప్ నిర్మాణాన్ని మంత్రి ప్రారంభించారు.పాత బస్టాండ్ వద్ద రూ.220 లక్షలతో ఆర్.సి.సి కాలవ నిర్మాణ పనులను ప్రారంభించారు.కళ్యాణదుర్గం నియోజక వర్గం పర్యటనకు వచ్చినరాష్ట్రగృహనిర్మాణ,ఐ.అండ్.పిఆర్ శాఖల మంత్రి కొలుసు పార్థసారథికి అడుగడుగునాప్రజలునీరాజనంపలికారు.ముందుగాకళ్యాణదుర్గం పట్టణంలోనిఎమ్మెల్యేరెసిడెన్సికి చేరుకున్న మంత్రికి ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు స్వాగతంపలికారు.రాష్ట్రకార్మిక సంక్షేమ బోర్డు చైర్మన్ వెంకటశివుడు యాదవ్, ఆర్డీఓవసంతబాబు,తదితరులుకూడామంత్రికిస్వాగతంపలికారు. కళ్యాణదుర్గం నియోజకవర్గ కేంద్రంలోని పాత బస్టాండ్ వద్ద 220 లక్షల రూపాయల అంచనా (15వ ఆర్థిక సంఘం మున్సిపల్ సాధారణ నిధులు) విలువతో ఆర్.సి.సి కాలవ నిర్మాణ పనులను మంత్రి, ఎమ్మెల్యేలు ప్రారంభించారు.



## గోరంట్లలో ఫీజులు డబ్బులు స్వాహా చేసిన ఐటిఐ ప్రిన్సిపల్

**– విద్యార్థుల సొమ్ము వెంటనే చెల్లించాలి**

**– ఏఐఎస్ఎ జిల్లా అధ్యక్షులు శివకుమార్**

**గోరంట్ల జూలై 30 మనంన్యూస్** : గోరంట్ల పట్టణం లోని వెంకటేశ్వర ఐటిఐ కాలేజీలో చదువుతున్న దాదావు 30 మంది విద్యార్థులకు ప్రభుత్వం పల్లికి వందనం కింద కాలేజీ ఖాతాల్లో కొన్ని నెలల క్రితమే వీరు జమ చేసినప్పటికీ కాలేజీ యాజమాన్యం విషయాన్ని బహిర్గతం చేయకుండా విద్యార్థులతో ముక్కు పిండి ఫీజులు వసూలు చేసిన సందర్భంగా విద్యార్థులు ఆందోళనకు దిగిన విషయం విధితమే... ఈ విషయంపై ఏఐఎస్ఎ జిల్లా అధ్యక్షులు శివకుమార్ స్పందిస్తూ.... గోరంట్ల పట్టణంలోని శ్రీ వెంకట సాయి ఐటిఐ కళాశాల ప్రిన్సిపాల్ శివన్న నాయక్ విద్యార్థుల ఫీజు డబ్బులు స్వాహా చేశారని, విద్యార్థులతో కళాశాల ఫీజు డబ్బులు కట్టించుకున్నారని,మరో పక్క ప్రభుత్వం కూడా ఫిబ్రవరి నెలలో వారి కళాశాల ఖాతా కు డబ్బులు వేయడం జరిగిందని,ఈ విషయాన్ని విద్యార్థులకు కానీ,వారి తల్లిదండ్రులకు కానీ చెప్పకుండా గోప్యంగా ఉంచి విద్యార్థులకు పంగనామాలు పెట్టినాడని,కాబట్టి విద్యార్థుల సొమ్ము ను వెంటనే తిరిగి చెల్లించాలని ఆల్ ఇండియా స్టూడెంట్స్ అసోసియేషన్ (ఏఐఎస్ఎ) డిమాండ్ చేస్తున్నామని,లేని పక్షాన పెద్ద ఎత్తున ఉద్యమాలుచేస్తామనిఈసందర్భంగాఐక్య విద్యార్థి సంఘాలుగా హెచ్చరించడం జరిగిందనిశివకుమార్‌తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు నాగార్జున,హరి,ఏఐఎస్ఎనాయకులు రమేష్, ధీరజ్, తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు...యూరియా అగుచాట్లు

## యూరియా కోసం .. రైతులు ఎదురుచూపులు - రైతు భరోసా కేంద్రాల్లో...నో స్టాక్



**ఆమడగూరు జూలై 30 మనంన్యూస్ :** రైతులే దేశానికి వెన్నుముక చెప్పుకుంటున్న పాలకులు .. రైతులకు కనీసం ఎరువులు పంపిణీ చేయడంలో కూటమి ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని పలువురు రైతులు ఆందోళన వ్యక్తం చేశారు. మండల వ్యాప్తంగా 15 రెవిన్యూ గ్రామాల్లో రైతులు బోరు బావులు వద్ద వివిధ పంటలైన వేరుశనగ, మొక్కజొన్న, సజ్జ, రాగి, వరి, తదితరు పంటలు సావు చేశారు. పంటల సాగు కోసం రైతుల అష్ట కష్టాలు పడి పంటలు సాగు చేస్తే పంటల దిగుబడికి వేసే యూరియా, డిఏపి తదితర మందులు రైతు భరోసా కేంద్రాలలో స్టాక్ లేకపోవడంతో రైతులు యూరియా డిఏపి మందుల కోసం కర్ణాటక ప్రాంతాలు అయ్యిన బాగేపల్లి, చింతామణి, చిక్ బాలాపూర్, చేలూరు తదితర ప్రాంతాలకు దాదాపు 50 కిలోమీటర్ల నుంచి 100 కిలోమీటర్ల వరకు వెళ్లి తెచ్చు కోవాల్సిన పరిస్థితి నెలకొంది. వంటలు బ్రతికించు కోవడానికి వందల కిలోమీటర్లు వెళ్లిన అక్కడ కొంతమంది దళారులు డిమాండ్ బట్టి అధిక రేట్లు కు విక్రయిస్తున్నారు. రైతులు ఓ ప్రక్క పంటల సాగు కోసం పెట్టిన పెట్టుబడులు కోసం తెచ్చిన అప్పులుతీర్చలేక రైతులు ఓ ప్రక్క తీరు ఇబ్బందులు పడుతుంటే మరో ప్రక్క ఎరువుల కొరత తో రైతులు అష్ట కష్టాలు పడుతున్నారు. దాదాపు మూడు నెలలుగా రైతులు యూరియా డీఏపీ కోసం కాళ్ళు అరిగేలా రైతు భరోసా కేంద్రాల వద్దకు రైతులు క్యూ కట్టిన రైతు భరోసా కేంద్రాల వద్ద ఎరువులు నో స్టాక్ అని బోర్డులు దర్శనం ఇవ్వడంతో రైతులు దిక్కు తోచుక ప్రవేట్ ఫర్టిలైజర్స్ షాపులు వద్దకు పరుగులు తీస్తున్నారు. ఇదేఅదునుగాభావించినఫర్టిలైజర్స్‌షాప్ యజమానులు యూరియా డిఏపి రెట్టింపు స్థాయిలో విక్రయిస్తున్నారు. ప్రభుత్వం యూరియా 50 కేజీల బస్తా 270 ఉండగా ప్రవేట్ ఫర్టిలైజర్ షాపులు యజమానులు 400 నుంచి 500 వరకు బ్లాక్ మార్కెట్లో విక్రయిస్తున్నారు. ప్రభుత్వం రైతు భరోసా కేంద్రాలకు ఎరువులు సరఫరా చేయకుండాఫర్టిలైజర్‌షాపులకు పెట్టింది పేరు. యూరియా బస్తాకు 500 ఇచ్చుకున్న ఫర్టిలైజర్ షాపులు రైతును బట్టి ఎరువులు పంపిణీ చేస్తున్నారు. ఇలాగే కొనసాగితే రైతులు వేసిన పంటలు ఎలా కాపాడుకోవాలో , పంటల సాగు కోసం ప్రవేటు వ్యక్తులు వద్ద చచ్చిన అప్పులు ఎలా తీర్చలో అర్థం కాక ఇలాగే కొనసాగితే ఆత్మహత్యలే శరణమని రైతులుతమ బాధను వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా రైతుల కష్టాలను గుర్తించి రైతు భరోసా కేంద్రాలలో ఎరువులు నిలవలు ఉంచి రైతుల ఆదుకోవాలని పలువురు రైతులు కోరుతున్నారు



# వివాహ కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ



**సింగనమల జులై 30 మనం న్యూస్ :** శింగనమల మండలం గుమ్మేపల్లి గ్రామంలో తెలుగుదేశం పార్టీ అనంతపురం జిల్లా అధికార ప్రతినిధి దేగల కృష్ణమూర్తి తమ్ముడు దేగల శ్రీనివాసుల కుమార్తె వివాహ కార్యక్రమానికి ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ హాజరయ్యారు. పెండ్లికూతురుని చేయు కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని వివాహ శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ గుత్తా ఆదినారాయణ. దేగల కృష్ణమూర్తి సర్పంచ్ దేగల లలితమ్మ సింగల్ విండో ప్రెసిడెంట్ గుర్రం లక్ష్మీనారాయణ సీనియర్ నాయకులు మారుతి నాయుడు ఆయకట్టు చైర్మన్ బోయ సత్యనారాయణ తరిమెల పెద్దిరెడ్డి మాసూల్ చంద్రమోహన్ కొయ్యగూర పెద్దన్న ఎర్రి స్వామి తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు



# చెత్తతో సంపద సృష్టించడమే సుజలాన్ సాహస ధ్యేయం

## అవగాహన సదస్సుకు ముఖ్య అతిథులుగా హాజరైన టిడిపి జిల్లా కార్యదర్శి మల్లికార్జున, తిప్పయ్య, ఎంపీపీ పెద్దన్న

**బెలుగుప్ప జులై 30 మనంన్యూస్ :** చెత్తతో సంపద సృష్టించడమే సుజలాన్ , సహస్ ధ్యేయ మంటూ ఆ కంపెనీ ప్రతినిధులు రామకృష్ణ,నగేష్ లు పేర్కొన్నారు. బుధవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయం నందు జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యదర్శి మల్లికార్జున, జిల్లా నాయకులు పెద్ద తిప్పయ్య, ఎంపిపి పెద్దన్నలతో కలిసి చెత్తతో సంపద కార్యక్రమంపై అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. సృజన సాహస కంపెనీ వారు బెలుగుప్పలో స్వచ్ఛత దిశగా మన పయనం కార్యక్రమాన్ని ప్రారంభించారు. ముఖ్య అతిథులు గా ఎంపీపీ పెద్దన్న అదే విధంగా జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యదర్శి మల్లికార్జున, జిల్లా నాయకులు పెద్ద తిప్పయ్యలు యు ఓ ఆర్ డి శివరంజని, స్థానిక సర్పంచ్ సాలిబాయి ఆవులన్న సర్పంచ్ రాము ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. అవగాహన సదస్సులో నగేష్, రామకృష్ణ మాట్లాడుతూ బెలుగుప్పలో చెత్త సేకరించి, సంపద సృష్టించేందుకు ప్రత్యేక కార్యక్రమాన్ని చేపట్టామన్నారు. ఇంటింటికి తిరిగి అవగాహన కల్పించి తడి చెత్త ,పొడి చెత్త సేకరించి కార్యక్రమాన్ని చేపట్టి గ్రామపంచాయతీకి ఆదాయం చేకూరేల చర్యలు



తీసుకుంటామన్నారు. ప్రభుత్వం కూడా స్వర్ణాంధ్ర ,స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని చేపడుతుందని వారు తెలిపారు. ప్రభుత్వం సహకారంతో ఈ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహిస్తామన్నారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ జిల్లా కార్యదర్శి మల్లికార్జున మాట్లాడుతూ కొన్ని సంవత్సరాలుగా బెలుగుప్పలో సుజలాన్ కంపెనీ ఉందని ఇక్కడి నుండి ఆ కంపెనీకి కోట్ల లో ఆదాయం ఉందన్నారు. కావున కంపెనీ వారు తమ బేలుగుప్ప గ్రామాన్ని అభివృద్ధి చెందేలా చర్యలు తీసుకోవాలన్నారు. అదేవిధంగా జిల్లా నాయకులు తిప్పయ్య మాట్లాడుతూ సుజలాన్ కంపెనీ వారు బెలుగుప్ప మండల కేంద్రంలో మహిళలకు మరుగుదొడ్లు లేక అనేక ఇబ్బందులు ఎదుర్కొంటు న్నారని మరుగు దొడ్లు నిర్మించాలని ఆయన వారికి తెలియ జేయడం జరిగింది. అదేవిధంగా కంపెనీ వారు ఒక అంబులెన్స్ మరియు డాక్టర్ ను నియ మిస్తే బాగుంటుందని ప్రజలకు అన్ని విధాలుగా సౌకర్యాలు అందుతాయని ఆయన పేర్కొన్నారు. అదేవిధంగా ఎంపీపీ పెద్దన్న మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి కోసం తిప్పయ్య, మల్లికార్జున లు గత 30 సంవత్సరాలుగా కష్టపడుతున్నారని ఆయన తెలిపారు. 2024 సంవత్సరంలో ప్రభుత్వం ఏర్పడిన వెంటనే తమ సొంత నిధులతో గ్రామంలో స్మశాన వాటికకు రహదారి, అదేవిధంగా ఉన్నత పాఠశాల ముందర డ్రైనేజీ ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ప్రతిరోజు వారిద్దరూ గ్రామాన్ని ఎలాఅభివృద్ధిచెయ్యాలా అని ఆలోచిస్తూ ఉంటారని ఆయనపేర్కొన్నారు. ఇలాంటివారు ప్రతి గ్రామంలో ఉంటే మండలం అంతా అభివృద్ధి చెందుతుందని ఆయన అన్నారు. అదేవిధంగా సుజలాన్ కంపెనీ ప్రతినిధి రామకృష్ణ మాట్లాడుతూ అంబులెన్స్, డాక్టర్ నియమించి గ్రామ అభివృద్ధి కోసం నిధులను మంజూరు చేయాలని తమ కంపెనీ ప్రధాన అధికారుల దృష్టికి తీసుకెళ్లి అభివృద్ధి చెందే విధంగాచర్యలుతీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలోఉపాధిహామీసిబ్బంది,స్వచ్ఛభారత్ సిబ్బంది సుజలాన్ కంపెనీ సిబ్బందిపాల్గొన్నారు.

# నేడు ఎన్టీఆర్ విగ్రహావిష్కరణకు తరలిరండి

## అమడగూరు సర్పంచ్ షబ్బీర్



**అమడగూరు , జూలై 30 మనంన్యూస్ :** ఆంధ్రప్రదేశ్ తెలుగువారి ఆత్మగౌరవాన్ని యావత్ ప్రపంచాన్ని చాటి చెప్పిన మహోన్నత వ్యక్తి నందమూరి తారక రామారావు కాంక్ష విగ్రహ ఆవిష్కరణకు పుట్టపర్తి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ మాజీమంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి, పుట్టపర్తి శాసనసభ్యులు పల్లె సింధూర రెడ్డి నేడు (గురువారం) స్థానిక బస్టాండ్ ప్రాంతంలో ఎన్టీఆర్ విగ్రహావిష్కరణ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరవుతున్నారు. మండలంలోని తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు నాయకులు అధిక సంఖ్యలో పాల్గొనాలని అమడ గురు సర్పంచ్ షబ్బీర్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా సర్పంచ్ షబ్బీర్ మాట్లాడుతూ తెలుగు వారి గుండెల్లో గుండె చప్పుడు నటసార్వభౌమ్య , పేదల పెన్నిధి నందమూరి తారక రామారావు మారముల ప్రాంతమైన ఆమడగురు మండలంలో ఆయన విగ్రహం ఏర్పాటు చేయడం ఎంతో అభినందనీయమన్నారు. మండలంలోని నందమూరి తారక రామారావు అభిమానులు, తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు నాయకులు పెద్ద సంఖ్యలో హాజరు కావాలని సర్పంచ్ షబ్బీర్ ఓ ప్రకటనలో తెలిపారు

# అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండాలి

## గ్రామాలలో సమస్యలు పరిష్కరించాలి

**లేపాక్షి జూలై 30 మనం న్యూస్ :** అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండి పనులుసత్వరంపరిష్కరించాలని టిడిపి నాయకులు అన్నారు. లేపాక్షి మండలం కోడి పల్లి పంచాయతీ కార్యాలయంలో అధికారులతో స్థానిక టిడిపి నాయకులుసమావేశంఅయ్యారు. ఇటీవల బదిలీపై వచ్చిన వివిధ శాఖల అధికారులతో సమావేశం ఏర్పాటు చేశారు. కొత్తగా వచ్చిన అధికారులకు శాలువాతోసన్మానించిపుష్పబుచ్చాలు అందించారు. కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత సీఎం చంద్రబాబు నాయుడు ప్రజలకు అందుబాటులో ఉండి వారి సమస్యలను సత్వరం పరిష్కరిం చేందుకు ప్రత్యేక శ్రద్ధ చూపాలని ఆదేశాలు



జారీ చేశారు. అయితే అందుకు భిన్నంగా మనమందరము మమేకమై ప్రజల సమస్యలను తెలుసుకొని వాటి పరిష్కరిం చేందుకు అధికారులు,ప్రజాప్రతినిధులుఒకటి కావాలన్నారు. ఎమ్మెల్యే నందమూరిబాలకృష్ణహిందూపురం నియోజకవర్గంకుప్రత్యేకనిధులుతీసుకొచ్చివాటి అభివృద్ధి లక్ష్యంగా ప్రత్యేక చొరవ చూపారు అన్నారు. ఏవైనా నిధులు కొరత ఉంటే ఒక జాబితా తయారుచేసి ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్తే వాటికి కావాల్సిన నిధులు తీసుకొచ్చేందుకు తమ ప్రత్యేక దృష్టి సారిస్తారని తెలిపారు. పార్టీలకు అతీతంగా ప్రతి ఒక్కరికి అన్ని సంక్షేమ పథకాలు అందించేందుకు ప్రత్యేక దృష్టి సారిద్దామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ ఇసుక రవాణా చేస్తున్న టిప్పర్లను సీజ్ చేసిన ఆర్డీఓ కేశవ నాయుడు



**సింగనమల జులై 30 మనంన్యూస్ :** అనంతపురంజిల్లాశింగనమల మండలంలోని తరిమెల గ్రామ సమీపం పెన్నానది నుండి అక్రమంగా టిప్పర్ల ద్వారా ఇసుకను తరలిస్తుండగా అనంత పురం ఆర్డీఓ కేశవ నాయుడు దాడులు నిర్వహించి అక్రమంగా ఇసుక తరలిస్తున్న రెండు టిప్పర్లను సీజ్ చేసి గార్లదిన్నె పోలీస్‌స్టేషన్‌తరలించినట్లు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆర్డీఓ మాట్లాడుతూ శింగనమల తహశీల్దార్ శేషారెడ్డి ఆధ్వర్యంలో అర్ధరాత్రి పెన్నా నదిలో తనీఖీలునిర్వహిస్తుండగా తరిమెల సమీపంనుండిఅక్రమంగాఇసుకతరలి స్తున్న వాహనాలపై దాడులు నిర్వహించి ఆవాహనాలనుసీజ్‌చేసినట్లు తెలియజేశారు.

# భక్తి శ్రద్ధలతో ఆంజనేయస్వామి విగ్రహ ప్రతిష్ఠ

మరూరు ఆలయంలో అన్నదానం



**రాప్తాడు,జులై 31,మనంన్యూస్:** రాప్తాడు మండలం మరూరు బిసి కాలనీలో గ్రామస్తుల ఆధ్వర్యంలో శ్రీ గణపతి- శ్రీ అభయాంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ట, ధ్వజస్తంభ ప్రతిష్ట పూజా కార్యక్రమాలు వైభవంగా భక్తి శ్రద్దలతో స్థానికులు నిర్వహించారు.గ్రామ పెద్దలు దాతల సాయంతో బీసీ కాలనీలో ఆంజనేయ స్వామి విగ్రహం, ధ్వజస్తంభం ఏర్పాటు చేశారు. సోమ, మంగళ, బుధవారం న ఉదయం నుంచి సాయంత్రం వరకు వేద పండితుల ఆధ్వర్యంలో పూజలు నిర్వహించారు. బుధవారం మరూరు సహకార సంఘం అధ్యక్షుడు గోనుగుంట్ల గోపాల్ అన్నదానం నిర్వహించారు. పూజా కార్యక్రమాలలో స్థానికులు పెద్ద ఎత్తున హాజరై మొక్కులు తీర్చుకున్నారు.



# వయోజనుల్లో అక్షరాస్యతను పెంచడమే ప్రధాన లక్ష్యం

ఉల్లాస్ ఫేస్ -2 అక్షర ఆంధ్ర కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి - అసిస్టెంట్ కలెక్టర్ సచిన్ సహార్






**అనంతపురం, జూలై 30 మనం న్యూస్ ప్రతినిధి :** జిల్లాలోని వయోజనులందరినీ అక్షరాస్యులుగా తీర్చిదిద్దడమే ప్రధాన లక్ష్యమని, రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఉల్లాస్ ఫేస్ - 2 అక్షర ఆంధ్ర కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ విజయవంతం చేయాలని అసిస్టెంట్ కలెక్టర్ సచిన్ సహార్ పిలుపు నిచ్చారు.బుధవారం అనంతపురం మున్సిపల్ కార్పొరేషన్ లోని నూతన సమావేశ భవనంలో వయోజన విద్యాశాఖ ఆధ్వర్యంలో 2025 - 26 కు సంబంధించి ఉల్లాస్ ఫేస్ - 2 అక్షర ఆంధ్ర కార్యక్రమం జిల్లా స్థాయిలో ఒకరోజు నిర్వహించారు.ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న అసిస్టెంట్ కలెక్టర్ సచిన్ సహార్ మాట్లాడుతూ జిల్లాలో 1,25,578 మందిని అక్షరాస్యులుగా తీర్చిదిద్దడమే లక్ష్యసాధనగా చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. వయోజనులకు ప్రతిరోజు సాయంత్రం 5 గంటల నుండి 7 గంటల వరకు బోధన అభ్యాసన కార్యక్రమం చేపట్టడం జరుగుతుందన్నారు.అలాగే బోధన వాచకములతో పాటు దృశ్య శ్రవణ వీడియోలు, అభ్యాసన పత్రాలు కూడా అందజేయడం జరుగుతుందన్నారు. దీనికై సంబంధిత అధికారులు సమన్వయంతో పరస్పర సహకారాలు అందిపుచ్చుకొని జిల్లాలో ప్రథమస్థానంలో ఉంచాలన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 2023లో నిర్వహించిన కుల సర్వే ద్వారా జిల్లాలో 15 నుండి 59 సంవత్సరాల మధ్య వయసు కలిగిన 3,76, 734 మంది నిరక్షరాస్యులను గ్రామ వార్డు సచివాలయాల ఆధ్వర్యంలో గుర్తించడం జరిగిందన్నారు. మొదటి విడతగా 2025- 26 సంవత్సరంలో ఆసక్తిగల 1,25,578 మంది వయోజనులను నిరక్షరాస్యులుగా ఎంపిక చేసి వారందరినీ అక్షరాస్యులుగా చేయడానికి అవసరమైన మేరకు చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. ప్రస్తుతం రెండో విడతగా అక్షరాంధ్ర అక్షరాస్యత కార్యక్రమం ఈనెల 20 నుండి మండల స్థాయిలో వాలంటరీ టీచర్స్ ని గుర్తించి వారికి మ్యాచింగ్ బ్యాటింగ్ ద్వారా పదిమందికి ఒక వాలంటరీ టీచర్ ను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అనంతరం వయోజన విద్య ఉపసంచాలకులు సంపంగి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఈనెల 26 నుండిఆగస్టు6వరకు మండల స్థాయిలో వాలంటరీ టీచర్స్, రిసోర్స్ పర్సన్లకు శిక్షణా కార్యక్రమాలు ఎంపీడీవో ఆధ్వర్యంలో నిర్వహించా లన్నారు.ఈ కార్యక్రమంలో డి.ఆర్. డి.ఎ.పి.డి శైలజ, విద్యాశాఖ సహాయ సంచాలకులు శ్రీనివాసులు, ఎంపీడీవోలు డిఆర్డిఏ ఏపీఎంలో ఎన్ఆర్ఈజీఎస్ ఏపీవోలు మెప్మా, వయోజన విద్య సిబ్బంది శ్రీధర్, సూర్యనారాయణ,రమణ,పరమేశ్వరప్ప, రవి, లక్ష్మీనారాయణ,ఉషారాణి తదితరులు పాల్గొన్నారు.

# కలగళ్లలో పొలం పిలుస్తుంది

వ్యవసాయ పంటల పరిశీలన



**కూడేరు జూలై 30 మనంన్యూస్:** మండల పరిధిలోని కలగళ్ల గ్రామంలో "పొలం పిలుస్తుంది" కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రైతులతో సమావేశం ఏర్పాటు చేశారు. అనంతరం, రైతులు, వ్యవసాయ అధికారులతో కలిసి ఆముదం పంట పొలాలకు సందర్శన జరగింది. కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి, వ్యవసాయ విస్తరణాధికారులు, ఎంపీఈవో, గ్రామ రైతులు పాల్గొన్నారు.

# అధికారులకు శిరోభారంగా మారిన పీ-4 సర్వే గ్రామసభలు

పీ-4 సర్వే గ్రామసభలో జనాలు లేక కాళీ కుర్చీలు దర్శనం



**నల్లచెరువు జులై 30 మనం న్యూస్ :** పేదరిక నిర్మూలనకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పి-4 సర్వే (పబ్లిక్ ప్రైవేట్ పీపుల్స్ పార్టనర్ షిప్)ను ఉగాది నుండి అమలు చేసేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్న సంగతి తెలిసిందే.అయితే ఈ పీ-4 సర్వే లో భాగంగా నిర్వహించే గ్రామ సభలు అధికారులకు కొన్నిచోట్ల శిరోబారంగా మారుతున్నాయి.జనాలు లేక అధికారులు మాత్రమే పి-4 సర్వే శిక్షణ తీసుకొని వెను తిరగాల్సిన పరిస్థితి నెలకొంటోంది.పి-4 సర్వే గ్రామసభ నిర్వహించడానికి రెండు రోజుల ముందు గ్రామంలో దండోరా వేయించడం,గ్రామ కూడళ్లలో పోస్టర్లు అతికించడం వంటివి అధికారులు నిర్వహించాల్సి ఉంటుంది.అయితే కొన్నిచోట్ల గ్రామాలలోని ప్రజలు గ్రామ సభలకు హాజరు కాకపోవడం అధికారుల అవగాహన లోపానికి నిదర్శనంగా మారుతోంది.మండల కేంద్రం నల్లచెరువు సచివాలయం-1 నందు పంచాయతీ కార్యదర్శులు,ఎంపీడీవో ఆధ్వర్యంలో బుధవారం పీ-4 సర్వే గ్రామ సభ నిర్వహించారు.ఈ కార్యక్రమానికి మేజర్ పంచాయతీ గ్రామ సర్పంచ్ పంచరత్నమ్మ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.అయితే ఈ గ్రామసభ అధికారులకు మాత్రమే పరిమితమైంది.గ్రామసభ నిర్వహించడానికి ఒకరోజు ముందు అధికారులు గ్రామంలో దండోరా వేయించినప్పటికీ జనాలు రాకపోవడంతో గ్రామసభ మొత్తం కాలి కుర్చీలతో దర్శనమిచ్చింది.దీంతో అధికారులకు గ్రామసభలు నిర్వహించడం శిరోబారంగా మారింది.దండోరాలు వేయించి తమ స్థాయిలో తాము అవగాహన కార్యక్రమాలు కల్పించినప్పటికీ గ్రామ సభకు ప్రజలు హాజరు కాకపోవడంతో అధికారులు సైతం అసహనం వ్యక్తం చేశారు.ఈ గ్రామ సభకు మొత్తం సచివాలయ ఉద్యోగులు,ఉన్నతాధికారులు, ఐదు నుండి ఆరు మంది గ్రామస్తులు మాత్రమే హాజరయ్యారు.మిగిలిన గ్రామస్తులు, నాయకులు ,ప్రజా ప్రతినిధులు గాని హాజరు కాకపోవడం పట్ల అధికారులు పీ-4 సర్వే నిర్వహించే విధానంపై కింద స్థాయి ఉద్యోగులకు శిక్షణ నిర్వహించి వెను తిరిగారు.ఎంపీడీవో వివరణ : ఈ విషయమై ఎంపీడీవో రఘునాథ గుప్తాను వివరణ కోరగా గ్రామస్థాయిలో గ్రామసభ నిర్వహించడానికి ఒకరోజు ముందు గ్రామం మొత్తం దండోరా వేయించామనితెలిపారు.అంతేకాకుండా గ్రామంలో తమ దృష్టిలో ఉన్న పేద కుటుంబాల వారికి పీ-4 పైకిందిస్థాయిపైస్థాయిఉద్యోగుల నుండి అవగాహన సైతం కల్పించినట్లు తెలిపారు. అయినప్పటికీ గ్రామ సభకు గ్రామస్తులు హాజరు కాకపోవడం తమలను కూడా బాధిస్తుందని పేర్కొన్నారు.

# మాజీ ముఖ్యమంత్రి వైసీపీ అధ్యక్షులు వైఎస్ జగన్మోహన్ రెడ్డి కృతజ్ఞతలు

- ఇనగలూరు సర్పంచ్ వైసీపీ సీనియర్ నాయకుడు నటరాజు

**మడకశిర,జులై 30,మనంన్యూస్:** తాడేపల్లిగూడెంలోని తన నివాసంలో రాష్ట్ర ముఖ్యమంత్రి,వైఎస్ఆర్సీపీ వ్యవస్థాపక అధ్యక్షులు వైఎస్ జగన్మోహన్ రెడ్డిని అగళి మండలం ఇ నగలూరు పంచాయతీ సర్పంచ్,వైసీపీ సీనియర్ నాయకుడు దొక్కలపల్లి నటరాజు మర్యాద పూర్వకంగ కలసి శాలువా కప్పి,పూలమాల వేసి ఘనంగా సన్మానించారు.ప్రత్యేక కృతజ్ఞతలు తెలియ జేసారు.ఈ సందర్బంగా పార్టీ అధినేత మాట్లాడుతూ అగళి మండలంలో వైసీపీ బలోపేతనికి మనవారందరితో కలిసి కలసికట్టుగా,సమన్వయంతో పాటు పడాల్సిందిగా పలు సూచనలు,సలహాలు ఇవ్వడం జరిగిందని సీనియర్ నాయకుడు దొక్క లపల్లి నటరాజు బుధవారం మనం ప్రతినిధితో ఫోన్లో మాట్లాడుతూ వివరించారు.ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి,శ్రీ సత్యసాయి జిల్లా వైఎస్ఆర్సీపీ కన్వీనర్ ఉషశ్రీ చరణ్,రాష్ట్ర బీసీ సెల్ ఉపాధ్య క్షులు, సమాజ సేవకుడు హలుకురు కాంతారాజు తదితరులు పాల్గొన్నారు.



# ప్రపంచ అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవ పోస్టరు విడుదల

- పుట్టపర్తి డిఎస్పి విజయ్ కుమార్

**పుట్టపర్తి జూలై 30 మనం న్యూస్ :** ప్రపంచ అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకుని బుధవారం మంగళకర డిగ్రీ కళాశాల లోవిద్యార్థిని విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పుట్టపర్తి డిఎస్పి విజయ్ కుమార్ ముఖ్యఅతిథిగా విచ్చేశారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు అవగాహన పెంచే లక్ష్యంతో (పిల్లల అక్రమ రవాణా మరియు లైంగిక దోపిడీకి వ్యతిరేకంగా చర్య, )ఆంధ్ర ప్రదేశ్ చాప్టర్, హెల్ప్ సంస్థ జన జాగృతి సంస్థ సంయుక్తంగా రూపొం దించిన ప్రత్యేక పోస్టర్ను డి.ఎస్.పి విడుదల చేశారు. ఈ సందర్భంగా విజయ్ కుమార్ మాట్లడుతూ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర పోలీస్ శాఖ రాష్ట్రం లో మానవ అక్రమ రవాణాను అంతమొందించడంలో న్యాయ వ్యవస్థ మరియు పోలీసు వ్యవస్థ కీలకపాత్ర పోషిస్తున్నాయని "మానవ అక్రమ రవాణా ఒక సామాజిక సమస్య మాత్రమే కాదు, ఇది గణంగా జరిగే సుస్థిరమైన ఆర్గనైజ్డ్ క్రైమ్. దీనికి వ్యతిరేకంగా కఠినమైన చట్టాలను అమలు చేయడం, ఇంటెలిజెన్స్ ఆధారిత విచారణలు జరిపి నిందితులను పట్టుకోవడం ఎంతో అవసరం" అని ఇందుకు భాదితులు తో పాటు సమాజంలోని ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు..జన జాగృతి సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ మాట్లాడుతూ మానవ అక్రమ రవాణా నిరోధకంతో పాటు బాధితుల హక్కులు, గౌరవం, నష్టపరిహారం, మానసిక వైద్యంతో పాటు వారికీ జాప్యం లేకుండా పునరావాసం కల్పించడం ముఖ్యం అని తెలిపారు.ఈ సందర్భంగా విడుదల చేసిన పోస్టర్లో "అక్రమ రవాణాను అరికట్టటానికి ప్రతి పోలీస్ అధికారులు, న్యాయవాది, సామాజిక కార్యకర్త కలసి పనిచేయాల్సిన బాధ్యత ఉంది" అనే నినాదం ప్రధానంగా ఉంది. చట్టాన్ని అమలు చేయడంలో సాంకేతికతను వినియోగించడం, వివిధ జిల్లాలు, రాష్ట్రాలు తో పాటు దేశాల మధ్యఏజెన్సీల మధ్య



సమన్వయం పెంపొందించటం, ఆర్థిక లావాదేవీలను గమనించి నెట్వర్క్లను ఛేదిం చటం వంటి చర్యలపై దృష్టి పెట్టాలి అని ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం పోలీస్ అధికారులను కోరారు.అక్రమ రవాణా రహిత సమాజాన్ని రాష్ట్రాన్నినిర్మించేందుకుప్రజల్లోఅవగాహన కల్పిం చేందుకు మా సంస్థ జన జాగృతి సత్యసాయి జిల్లా వ్యాప్తంగా ప్రచారకార్యక్రమాలు నిర్వహిస్తు న్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జన జాగృతి పెనుకొండ ప్రాజెక్ట్ మేనేజర్ ఆంజనేయులు, ప్రిన్సిపాల్ రమేష్ బాబు, ఇతర అధ్యాపక బృదం, విద్యార్థిని, విద్యార్థులు, ఎంఈఏ అశోక్, ఏఎన్ఎం హరిత, ఓ ఆర్ డబ్ల్యు ఎస్పిఈఎస్ పాల్గొన్నారు.

# ఆదర్శ పంచాయతీగా మడకశిర నగర పంచాయతీ అభివృద్ధికి ప్రత్యేక కృషి

■ పాలకమండలి అధికారులు సమన్వయంతో ప్రజలకు సేవా చేయాలి ■ ఎమ్మెల్యే టీటీడీ సభ్యులు ఎంఎస్ రాజు



**మడకశిర,జులై 30,మనంన్యూస్:** మడకశిర నగరపంచాయతీని ఆదర్శ పంచాయతీగా అభివృద్ధి చేసేందుకు తనవంతు బాధ్యతగా కృషి చేస్తానని ఎమ్మెల్యే,టీటీడీ పాలకమండళి సభ్యులు ఎంఎస్ రాజు తెలిపారు.స్థానిక నగర పంచాయతీ కార్యాలయంలోని సమావేశ భవనం నందు బుధవారం చైర్మన్ నరసింహ రాజు అధ్యక్షతన సాధారణ కౌన్సిల్ సమావేశం నిర్వహించారు.ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే హాజరయ్యారు. నూతనంగా ఎన్నికైన చైర్మన్,వైస్ చైర్మన్ లను అయన అభినందించారు.అదేవిదంగా ఎమ్మెల్యే రాజుకు చైర్మన్‌తో పాటు కౌన్సిలర్లు శాలువా కప్పి,పూలమాలలు వేసి ఘనంగా సన్మానించారు. నగరపంచాయతీలో జరుగుతున్న,త్వరలోనే చేపట్టనున్న అభివృద్ధి కార్యక్రమాల నివేదికను కమిషనర్ జగన్నాథ్ చదివి వినిపించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజాప్రతినిధులు,అధికారులు కలసి కట్టుగా సమన్వయంతో పనిచేస్తే ఉత్తమ ఫలితాలను సాధించేందుకు ఎంత గానో దోహద పడుతుందన్నారు.ప్రజల మధ్య ఉండి ప్రజల సమస్యలను పరిష్కరించడంపై పాలకమండలి,అధికారులు దృష్టిపెట్టాలన్నారు.ప్రజా సంక్షేమం, అభివృద్ధే లక్ష్యంగా తమ విధులు నిర్వహించాలన్నారు. మడకశిర మున్సిపాలిటీని అన్ని రంగాల్లో ముందువరుసలో నిలబెట్టాలన్నారు. ప్రజలు ఎదుర్కొనే సమస్యలను ప్రజాప్రతినిధులు, అధికారులు ప్రజల వద్దకే వెళ్లి తెలుసుకుంటే ప్రజల్లో సంతృప్తి స్థాయి పెరుగుతుందన్నారు.ప్రభుత్వంపై ప్రజలకు నమ్మకం కూడా పెరుగుతుందన్నారు. వార్డు కౌన్సిలర్లు విధిగా ప్రతి శుక్రవారం, శనివారం వారివారి వార్డుల్లో సంబంధిత అధికారులతో కలిసి పర్యటించాలన్నారు. ప్రజల యోగక్షేమాలు అడిగి తెలుసుకోవాలని, ప్రజలు చెప్పే చిన్న చిన్న సమస్యలను అక్కడికక్కడే అధికారులతో మాట్లాడి పరిష్కరిస్తే ప్రజలు చాలా సంతోషపడతార న్నారు. మున్సిపాలిటీకి ఆదాయాన్ని పెంచే దిశగా అధికారులు, ప్రజాప్రతినిధులు ఆలోచించాల్సిన అవసరం దంతైనా ఉందన్నారు. మడకశిర మున్సిపాలిటీ అభివృద్ధే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ పనిచేయాలిసిందిగా అయన కోరారు. అధికారులు తమ సచివాలయం పరిధిలోప్రజాప్రతినిధులు పర్యటించే సమయంలో తప్పకుండా అందుబాటులో ఉండాలన్నారు. నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటేనే తమపై ప్రజల్లో విశ్వాసం పెరుగుతుందని ఎమ్మెల్యే వివరించారు. మడకశిర నగరపంచాయతీ అభివృద్ధికి సంబంధించిన పలు అభివృద్ధి కార్యక్రమాలకు సమావేశంలో చర్చించి నిర్ణయాలు తీసుకున్నారు.దాదాపుగా రూ 1కోటి వ్యయంతో 8 సీసీ రోడ్లు,డ్రైనేజిలు పనులు,3 శానిటేషన్ పనులు,5 తాగునిటీ సమస్యలు పరిస్కారం కోసం,అదేవిదంగా వీధి దీపాలు ఏర్పాటుకు కౌన్సిల్ సమావేశంలో ఏకగ్రీవనిర్ణయంతీసుకున్నారు.కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ ప్రభావతి, వార్డు కౌన్సిలర్లు,నగరపంచాయతీ అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.



# కూటమి నేతల్ని నిలదీయండి

■ చిలమత్తూరులో "బాబు షూరిటీ - మోసం గ్యారెంటీ" ప్రోగ్రాం

■ రాష్ట్ర ప్రజలను చంద్రబాబు మోసం చేశారు

■ హిందూపురం వైసీపీ ఇన్చార్జ్ దీపికమ్మ



**చిలమత్తూరు, జులై 30, మనంన్యూస్:** మోసపూరిత హామీలతో అధికారంలోకి వచ్చిన కూటమి నేతల్ని నిలదీయాలని హిందూపురం వైయ్యస్సార్ సీపీ ఇన్చార్జ్ దీపికమ్మ సూచించారు. బాబు షూరిటీ - మోసం గ్యారెంటీ, రీకాల్ బాబు కార్యక్రమాన్ని చిలమత్తూరు మండలంలో బుధవారం నిర్వహించారు. మండల పరిధిలోని దేమకేతేపల్లి, టేకులోడు, కోడూరు, చాగలేరు, పలగలపల్లి, సోమగట్ట, మరసలపల్లి, కొడికొండ పంచాయతీలలో వైసీపీ మండల కన్వీనర్ ఎస్.రామకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి దీపికమ్మ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇచ్చిన హామీలు అమలు చేయకుండా చంద్రబాబు రాష్ట్ర ప్రజలను మోసం చేశారని ధ్వజమెత్తారు. హామీలు అమలు చేయాలని స్థానిక నేతల్ని ప్రజలు నిలదీస్తే, వారు ఎమ్మెల్యేలను నిలదీస్తారనీ, ఎమ్మెల్యేలు సీఎం చంద్రబాబుని నిలదీస్తారనీ పేర్కొన్నారు. అలా అయితేనే ఈ ప్రభుత్వానికి బుద్ధి వస్తుందని తెలిపారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన సూపర్-6 హామీలను గాలికి వదిలేశారని విమర్శించారు. అధికారంలోకి వచ్చి 13 నెలలు దాటినా ఒక్క హామీని కూడా సరిగ్గా అమలు చేసిన పాపానా పోలేదని ఆరోపించారు. చంద్రబాబుని నమ్మి ఓటు వేసినందుకు అన్ని వర్గాల ప్రజలూ మోసపోయారన్నారు. ఈ కార్యక్రమంలో వైయ్యస్సార్ సీపీ ప్రజాప్రతినిధులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు, పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# కుంచిటిగర సముదాయ భవనంకు ఎమ్మెల్యే రాజు రూ 5లక్షలు విరాళం ప్రకటించడం పట్ల హర్షం

– కుంచిటిగర నాయకులు ఆధ్వర్యంలో ఘన సన్మానం



**మడకశిర,జులై 30,మనంన్యూస్:** మడకశిర నియోజక వర్గం కుంచిటిగర సంఘం ఆధ్వర్యంలో మడకశిర పట్టణ సమీపంలోని బేగార్లపల్లి క్రాస్ వద్ద కొత్తగా నిర్మిస్తున్న కుంచిటిగ సముదాయ భవనం(కల్యాణ మండపం) నిర్మాణంనకు తన వంతు బాధ్యతగా ఎమ్మెల్యే,టీటీడీ పాలకమండలి సభ్యులు ఎంఎస్ రాజు రూ 5 లక్షలు విరాళం ప్రకటించడం పట్ల నియోజక వర్గంలోని కుంచిటిగర నాయకులు,సోదర సోదరి మణులు, యువకులు తదితరులు తమ హర్షం వ్యక్తం చేసారు.ఇటీవలే గుడిబండ మండలం సింగల్ విండో సొసైటీ అధ్యక్షులు,డైరెక్టరలుగా ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే సభలో మాట్లాడుతూ మడకశిర వద్ద నిర్మాణంలో ఉన్న కుంచిటిగర సముదాయ భవనం పూర్తి చేసేందుకు తన వంతు బాధ్యతగా రూ 5లక్షలు విరాళం ప్రకటించిన విషయం తెల్సిందే.ఈ నేపథ్యంలో మడకశిర పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బుధవారం రాష్ట్ర కుంచిటి వక్కలిగా సాధికారత కన్వీనర్ విఎం పాండురంగప్ప, నియోజకవర్గంలోని గుడిబండ,జమరాపురం మండల కన్వీనర్లు లక్ష్మీ నరసప్ప,ఇ.క్రిష్ణ మూర్తిలు, సింగల్ విండో అధ్యక్షులు కుమార్ స్వామి,గణేష్ లు టిడిపికి చెందిన కుంచిటి వక్కలిగ వర్గంనకు చెందిన నాయకులు తదితరులు ఎమ్మెల్యే ను మర్యాద పూర్వకంగా కలసి వారు కృతజ్ఞతలు తెలియ జేశారు.అదేవిదంగా వారు ఎమ్మెల్యే రాజుతో పాటు మాజీ ఎమ్మెల్సీ తిప్పేస్వామి,రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ మూర్తిలకు శాలువా కప్పి, పూలమాలలు వేసి ఘనంగా సన్మానించారు. అనంతరం మీడియా సమావేశంలో మడకశిర మండల మాజీ కన్వీనర్ మాట్లాడుతూ కుంచిటిగర సంఘం ఆధ్వర్యంలో మడకశిర పట్టణం సమీపంలో నిర్మిస్తున్నకుంచిటిగర సముదాయ భవనం నిర్మాణంనకు మనం అడగకుండానే తనవంతు బాధ్యతగా ఎమ్మెల్యే రాజు రూ 5లక్షలు విరాళం ప్రకటించడం అభినందించదగ్గ విషయమన్నారు.అక్కడికే ఆగకుండా మడకశిరలో కుంచిటి వక్కలిగల ఆరాధ్య దైవమైన శ్రీ కెంపేగౌడ విగ్రహంను ఏర్పాటుకు కృషి చేస్తానని భరోసా నివ్వడం మంచి శుభ పరిణామమ న్నారు. ఈ నేపథ్యంలో కుంచిటిగర నాయకులు, సోదరులు,యువకులు మనమందరం రాజకీయ పార్టీలకు అతీతంగా ఐక్యమత్యంతో ఎమ్మెల్యే రాజుకు సంఘం ఆధ్వర్యంలో ఘనసన్మానంనిర్వహిద్దామని లక్ష్మీ నారాయణ కోరారు.ఈ కార్యక్రమంలోఅగళి మాజీ సింగిల్ విండో అధ్యక్షుడు శ్రీనివాస్, మాజీ ఎంపీపీ బసవరాజు, క్లస్టర్ ఇంచార్జిశివకుమార్,నాయకులుటిడిపల్లిభాస్కర్‌రెడ్డి,ఈరేగౌడ్ వారి మంజునాథ్ గౌడ్, మడకశిర నియోజకవర్గం లోని ముఖ్య నాయకులు, కులభాందవులు, తెలుగుదేశం పార్టీ నాయకులు,తదితరులు, ప్రజా ప్రతినిధులు, పాల్గొన్నారు.



# రామాలయ నిర్మాణానికి ఆర్థిక విరాళం



**నల్లచెరువు జులై 30 మనం న్యూస్** : మండల కేంద్రంలోని బసవన్నకట్ట వద్ద పునర్నిర్మానిస్తున్న రామాలయానికి మండలానికి చెందిన చికెన్ సెంటర్ యజమాని నాగార్జున రూ.10వేలు ఆర్థిక విరాళం అందజేసినట్లు కమిటీ సభ్యులు తెలిపారు.ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ ఆలయ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కూడా తమ వంతు విరాళాన్ని అందజేసి ఆలయ అభివృద్ధికి తోడ్పడాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు నల్లచెరువు పంచాయతీ మాజీ సర్పంచ్ నరసింహారెడ్డి,పడుచూరి నగేష్ కుమార్,వెంకట్ రెడ్డి,రమణారెడ్డి,ఆలయ సభ్యులు వేమయ్య,కెసి వెంకటనారాయణ, ఓబులప్ప, లక్ష్మీనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

# పంటల సాగులో మెలకువలు పాటించాలి

**రాప్తాడు, జులై 30, మనంన్యూస్:** రైతులు మెలుకవలు పాటించి పంటలు సాగు చేయాలని వ్యవసాయ శాఖ అధికారి కృష్ణ చైతన్య పిలుపు నిచ్చారు. బుధవారం అయ్యవారిపల్లిలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. వ్యవసాయ అధికారి మాట్లాడుతూ పంటల సాగునకు సేంద్రియ ఎరువులు పిచికారి చేసి పెట్టుబడులు తగ్గించుకోవాలన్నారు. పంటల సాగునకు వ్యవసాయ శాఖ అధికారులు సూచనలు పాటించాలన్నారు. పంటల నమోదు నిర్వహించారు. కార్యక్రమంలో ఏఈఓలు రంజిత, సుజిత, రైతు సేవా కేంద్ర సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.



# హామీల అమలలో కూటమి ప్రభుత్వం విఫలం :సాకే శైలజనాథ్

బాబు మీ హామీల అమలు ఎప్పుడు : వైఎన్ఆర్



**గార్లదిన్నె జూలై 30 మనంన్యూస్ :** హామీలు అమలలో కూటమి ప్రభుత్వం విఫలం అని సింగనమల నియోజకవర్గం ఇంచార్జ్ సాకే శైలజనాథ్ పేర్కొన్నారు. రీకాలింగ్ చంద్రబాబు మేనిఫెస్టో కార్యక్రమంలో సాకే శైలజనాథ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంటింటి వద్దకు వెళ్లి ప్రజలతో వారి కష్టాలను అడిగి నేరుగా తెలుసు కుని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఇచ్చిన ప్రతి హామీనే నెరవేర్చిన జగన్మోహన్ రెడ్డి నాయకత్వంలో మరొకసారి అధికార పగ్గాలు చేపట్టగానే సంక్షేమ రాజ్యం వస్తుందని ప్రజలకు తెలియజేస్తూ ముందుకు సాగారు.ఈ కార్యక్రమంలో అనంతపురం జిల్లా రైతు విభాగం అధ్యక్షులు వై నారాయణ రెడ్డి మండల కన్వీనర్ ఎక్కులూరి ఎల్లారెడ్డి, తిమ్మంపేట ఓబిరెడ్డి భాస్కర్ రెడ్డి, పెద్దన్న, వనమాల నాగరాజ్ నాయకులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు



## శ్రీచైతన్య పాఠశాలలో మొక్కలు నాటే కార్యక్రమం



**అనంతపురం, జులై 30 మనంన్యూస్ :** స్థానిక కోర్టు రోడ్డులోని శ్రీ చైతన్య పాఠశాలలో ప్లాంటేషన్ కార్యక్రమంలో భాగంగా ఏజీఎం సుబ్బారెడ్డి చేతుల మీదుగా మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు. విద్యార్థులనుద్దేశించి ఏజీఎం సుబ్బారెడ్డి మాట్లాడుతూ.. చెట్లు మనకు ప్రాణ స్నేహితులు అని, వీటివల్ల తాజా కూరగాయలు, పండ్లు, పుష్యలమైన గాలి లభిస్తుందన్నారు. మనం ఎంత ఎక్కువ చెట్లు నాటితే ప్రపంచం అంత బాగుంటుందన్నారు. నేడు చెట్టు.. రేపు ఆక్సిజన్.. భవిష్యత్ తరానికి ఈ వాక్యం నాంది అవుతుం దన్నారు. చెట్లు కార్బన్‌డయాక్సైడ్ తీసుకొని ఆక్సిజన్ వదులుతుందన్నారు. ముఖ్యంగా చెట్ల వలన కాలుష్యం తగ్గుతుందని, ఓజోన్ ఎఫెక్ట్‌ను కూడా తగ్గిస్తుందన్నారు. చెట్లు మనకు ఔషధపరంగా కూడా ఉపయోగ పడతాయన్నారు. చెట్లు మానవ మనుగడకే కాకుండా ఇతర జీవుల ఆవాసానికి కూడా ఉపయోగపడతాయని, తరచుగా వచ్చే వరదల వల్ల నేల కోత కాకుండా నిరోధిస్తాయన్నారు. కార్యక్రమం అనంతరం విద్యార్థులతో కూడా చెట్లు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ తబస్సుం, డీన్లు సిరాజుద్దీన్, చిరంజీవి, ఏవో గోపాల్, అకాడమీ కోఆర్డినేటర్ ఇర్షాద్, విద్యార్థినీ విద్యార్థులు, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## కులవ్యవస్థ నిర్మూలనపై అవగాహన



**నల్లచెరువు జులై 30 మనంన్యూస్ :** మండల కేంద్రంలోని అంబేద్కర్ కాలనీలో కుల వ్యవస్థ నిర్మూలనపై తాహసీల్దార్ జమానుల్లా ఖాన్ బుధవారం కాలని వాసులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా కాలనీ వాసులతో ఆయన మాట్లాడుతూ ఎస్.సి.ఎస్.టి అగ్రవర్ణ కులాల వారిని తక్కువ భావంతో చూడటం,వ్యత్యాసం ఆపడం వంటివి ఏమైనా జరుగుతున్నాయా అని కాలనీ వాసులను అడిగి తెలుసుకున్నారు. త్రాగునీటికుళాయిలవద్ద,ఆలయాల వద్ద తగాదాలు లేకుండా సామరస్యంగా, సఖ్యతతోమెలగాలనిసూచించారు. ఈసందర్భంగా అంబేద్కర్ కాలాని వాసులు నీటి ట్యాంక్ కావాలని కోరగా సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు. కార్యక్రమంలో మేజర్ పంచాయతీ సర్పంచ్ పంచరత్నమ్మ, పోలీస్ సిబ్బంది, వి ఆర్ ఏ పతి కాలని వాసులు తదితరులు పాల్గొన్నారు.

## అన్నదాత సుఖీభవ కోసం రైతులు ఎన్‌పిసిఐ లింకు చేయించుకోండి

– మండల వ్యవసాయశాఖ అధికారి మంజునాథ్



**అమరాపురం,జులై 30,మనంన్యూస్:** కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు కలసి ఆగస్టు 2న అన్నదాత సుఖీభవ పథకం ద్వారా రూ 7వేలు నగదును రైతు బ్యాంకు ఖాతాల్లో జమా చేయనున్న నేపథ్యంలో ఇప్పటివరకు ఎన్‌పి సిఐ చేయించుకోని రైతులు వెంటనే చేయించు కోవాల్సిందిగా అమరాపురం మండల వ్యవసాయ శాఖ అధికారి మంజునాథ్ తెలిపారు. బుధవారం తన కార్యాలయంలో విలేకరులతో అయన మాట్లాడుతూఅమరాపురం మండలంలో ఇప్పటివరకు 314 మంది రైతులు ఎన్పీసీఐ లింకు చేయించు కోలేదన్నారు. కావున బాధిత రైతులు ఎన్పీసీఐ లింక్ చేయించు కోవడానికి తమ,తమ బ్యాంక్ లకు వెళ్లి వెంటనే లింకు చేసుకోవాలన్నారు. బ్యాంకులో లేదా పోస్ట్ ఆఫీస్ నందు కొత్తగా అకౌంట్ ప్రారంభిస్తే ఎన్‌పిసిఐ లింక్ అవుతుందని ఏఓ తెలియజేశారు. ఇప్పటికే మండలంలోని అన్ని రైతు సేవా కేంద్రాలలో రైతుల జాబితాలను నోటీసు బోర్డులో అతికించడం జరిగిందన్నారు. కావున రైతులు మరిన్ని వివరాలుకోసం ఆయా రైతు సేవ కేంద్రాల అధికారులను సంప్రదించి వెంటనే ఎన్పీసీఐ లింక్ అయ్యే విధంగా చూడాలని ఏఓ మంజునాథ్ కోరారు.

## బాబు షూరిటీ - మోసం గ్యారెంటీ అంటూ అబద్ధాలు ప్రచారం చేస్తున్న వైసిపి పార్టీ

ఎమ్మెల్యే బండారు శ్రావణి



**గార్లదిన్నె జులై 30 మనం న్యూస్ :** మాపరిపాలన"బాబుషూరిటీ–అభివృద్ధి గ్యారెంటీ",అందుకు మా పరిపాలన తీరే "వారెంటీ " అంటూ ముందుకు వెళ్తున్నాము, నేడు మీరు అబద్ధాలు ప్రచారం చేయడానికి వెళుతున్నటువంటి రోడ్లు వేసింది మేము డ్రైనేజీలు వేసింది మేము మీ అబద్ధాలు కలపవలసింది ఆ డ్రైనేజీ లోనే, నేడు చూస్తే పరిపాలనలో గత ప్రభుత్వం ఎన్నో తప్పులు చేసింది. మీ మోసం మీ పరిపాలన ఏ విధంగా ఉందో కొన్ని ఉదాహరణలతో వివరిస్తాను దయ్యాలకుంటపల్లి గ్రామపంచాయతీ నందు జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కు సంబంధించిన గత ప్రభుత్వంలో 2020 -24 వరకు జరిగిన అవినీతి దాదాపుగా 1,22,975 రూపాయలు చనిపోయిన వారి పేరు మీద డ్రా చేయడం జరిగింది మరియు 194 మందికి జాబ్ కార్డులకు కొత్త వారి ని జోడించి 23 లక్షల 65 వేల ఇరవై మూడు రూపాయలు వైసీపీ ప్రభుత్వం దయ్యాలకొండపల్లి ఫీల్డ్ అసిస్టెంట్ రామచంద్ర రెడ్డి అవినీతికి పాల్పడ్డారని సోషల్ ఆడిట్ ద్వారా తేల్చారు, ఇంకా ఆడిట్ జరగాల్సినవి ఇంకెన్ని ఉన్నాయో, ఒక్క మేజర్ పంచాయతీ అయినటువంటి బుక్కరాయ సముద్రంలోనే దాదాపుగా రెండు కోట్ల అవినీతి జరిగిందని తేల్చడం జరిగింది. ఎంపీపీ సంతకాలు ఫోర్జరీ చేసి దొంగ బిల్లులు పెట్టి ఎన్నో మరెన్నో అన్యాయాలు చేశారు ఉపాధి హామీ పనులు కూడా జెసిబి లతో చేయించి అలా కూడా ప్రజల సొమ్మును దండుకున్నారు ఇలాగా మీ అవినీతికి అంతే లేదు. మీ అవినీతి ఎంతలా ఉందంటే సముద్రానికి అంతం లేదు మీ అవినీతికి అదుపు లేదు ఆ తప్పులను చేసిన వ్యక్తులను చట్ట ప్రకారం శిక్షిస్తూ ప్రజలకు ఇచ్చినటువంటి హామీలను నెరవేరుస్తూ అటు అభివృద్ధిని ఇటు సంక్షేమాన్ని సమానంగా చూసుకుంటూ మరియు చేసుకుంటూ ముందుకెళుతున్నటువంటి ప్రభుత్వం మా కూటమి ప్రభుత్వం, నేడు వైసీపీ వారి మాటలు ఎలా ఉన్నాయి అంటే ఏనుగు వెళితే కుక్క మొరిగి నట్టుగా ఉన్నాయి, చదువుకునేటువంటి విద్యార్థి విద్యార్థుల నుండి పండు ముసలి అవ్వతాతల వరకు అందరికీ సంక్షేమాన్ని అందిస్తున్నటువంటి ప్రభుత్వం మా కూటమి ప్రభుత్వం అందుకు నిదర్శనం తల్లికి వందనం చదువుకునేటువంటి విద్యార్థులు ఎంత మంది ఉంటే అంతమందికి ఇచ్చాం అదేవిధంగా అవతాతలకి ఎన్టీఆర్ భరోసా కింద పెన్షన్ 3000 నుండి 4000కి ప్రభుత్వం ఏర్పాటు అయిన వెంటనే ఇవ్వడం జరిగింది అటు వికలాంగులకి 3000 నుండి 6000కి పెంచడం జరిగింది . మరియు బెడ్ రీడన్ అంటే మంచానికే పరిమిత మైనటువంటి వికలాంగులకు ఏకంగా 15000 ఇస్తున్నాం మరియు డయాలసిస్ పేషెంట్లకు 10000 ఇస్తున్నాం, డిగ్రీ బీటెక్ మరియు ఇతర కోర్సులు చేసినటువంటి విద్యార్థిని విద్యార్థులకు ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలతో సహా విడుదల వారీగా చెల్లిస్తున్నాం . మరియు మహిళలు స్వయం ఉపాధి కోసం కుట్టు మిషన్ ట్రైనింగ్ ఇస్తూ ఉచిత మిషన్ అందించ బోతున్నాం , ఇలా ప్రతి వర్గాన్ని ఆదరిస్తూ ముందుకు వెళు న్నాంఅన్నదాత సుఖీభవ ఆగస్టు నెలలో అందించ బో తున్నాం, ఉచిత బస్సు ఆగస్టు 15 నుండి ప్రారంభమవుతుంది, అన్న క్యాంటీన్లు ద్వారా ఎంతో మంది పేదలకు కడుపు నిండు తుంది, డీఎస్సీ ద్వారా దాదాపు 17వేల టీచర్ ఉద్యోగాలు భర్తీ చేస్తున్నాము, ప్రతి మూడు నెలలకు ఓసారి జాబ్ మేళాలు నియోజకవర్గాల వారీగా నిర్వహించి నిరుద్యోగ యువతకి ఉద్యోగం వచ్చే విధంగా చేస్తూ ఉపాధిని కల్పిస్తున్నాం, గత ప్రభుత్వం ప్రతి వర్గాన్ని నిర్లక్ష్యం చేస్తూ జగన్ షూరిటీ అన్యాయం గ్యారెంటీ అనే విధంగా సాగిందని నిస్సందేహంగా చెప్పవచ్చునుకులం చూడడం మతంజూడం వర్గం చూడం అంటూ అందరినీ సమానంగా మోసం చేసిన వ్యక్తి మీ జగన్ మోహన్ రెడ్డిప్రజలు ఎలక్షన్లో ద్వారా తమ నిర్ణయాన్ని చక్కగా తెలియజేశారు మాకు మంచి మెజార్టీ ఇచ్చారు ఆ ఇచ్చిన మెజార్టీ ప్రకారం ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకునే విధంగా మా పరిపాలన కొనసాగుతోంది, మీకు ప్రజల్లో వెళ్లడానికి అవకాశం లేదు అవకాశం లేక ఒక అవకాశాన్ని సృష్టించుకుని బాబు సూరిటీ మోసం గ్యారెంటీ అంటూ మీరు మోసం చేయడానికి బయలుదేరారుఅన్న వస్తున్నాడు మంచి రోజులు వస్తున్నాయి అని, అవి ప్రజలకు కాదు మీకు అని గత ఐదేళ్ల పాలనలో ప్రజలకు మీరు తెలియ జేశారు ప్రజలు కూడా మంచి రోజుల కోసం మమ్మల్ని గెలిపించారు ఎమ్మెల్యే బండారు శ్రావణి తెలిపారు

## వర్గ విబేదాలను పక్కన పెట్టి స్నేహభావంతో పార్టీ పోలోపేతానికి కృషి చేద్దాం

కూటమి ప్రభుత్వ మోసాలను ప్రజలకు వివరిద్దాం – వైకాపా మండల కన్వీనర్ రవికుమార్ రెడ్డి



**నల్లచెరువు జులై 30 మనంన్యూస్ :** వర్గ విభేదాలు పక్కన పెట్టి మండలంలో పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరం కృషి చేద్దామని వైకాపా మండల కన్వీనర్ రవికుమార్ రెడ్డి పిలుపునిచ్చారు. బుధవారం నల్లచెరువు మండల పరిధిలోని పి.కొత్తపల్లి గ్రామ పంచాయతీలో కదిరి శాసనసభ సమన్వయ కర్త శ్రీ మక్బూల్ అహమ్మద్ ఆదేశాల మేరకు వైసీపీ రాష్ట్ర అధ్యక్షులు వై ఎస్ జగన్మోహన్ రెడ్డి తలపెట్టిన చంద్రబాబు షూరిటీ–మోసం గ్యారెంటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ కూటమి ప్రభుత్వం ప్రజలకు చేస్తున్న మోసాలను, ప్రభుత్వం రాష్ట్రంలో చేస్తున్న అరాచకాలను,మోసాలను, దుర్మార్గాలను ప్రజలలోకి తీసుకెళ్లాలనే ఉద్దేశంతో మాజీ ముఖ్యమంత్రి వై ఎస్ జగన్మోహన్ రెడ్డి ఈ కార్యక్రమాన్ని రూపొందించారన్నారు. గతంలో ప్రతిపక్ష నేతగా ఉన్న నారా చంద్రబాబు బాబు నాయుడు ఎన్నికల ప్రచారంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే సూపర్ సిక్స్ హామీలు అమలు చేస్తామని చెప్పి అధికారంలోకి వచ్చి కూటమి ప్రభుత్వం ఏడాదిన్నర సంవత్సరం అయినా ఏ ఒక్క హామీని సక్రమంగా నేరవేర్చలేదన్నారు. సాధ్యం కానీ హామీలు ఇచ్చి ఇప్పుడు సూపర్ సిక్స్ హామీలు అమలు చేయాలంటే రాష్ట్రాన్ని అమ్మాలని టిడిపి రాష్ట్ర నాయకులు చెప్పడం హాస్యాస్పదంగా ఉందన్నారు. ఇచ్చిన హామీలను అమలు చేయలేక రాష్ట్ర ప్రజల ద్రుష్టిని మరల్చడానికి రాష్ట్ర వ్యాప్తంగా వైసీపీ నాయకులను,కార్యకర్తలను అక్రమ కేసులు బాణాయించి జైలులో పెడుతున్నారన్నారు. కూటమి ప్రభుత్వం చేస్తున్న అరాచకాలను ప్రజలు గమనిస్తున్నారని తెలిపారు. కూటమి ప్రభుత్వం ఏడాదిన్నార పాలనలోనే ప్రజలలో తీవ్ర వ్యతిరేకత మూట కట్టుకుందన్నారు. రానున్న రోజులలో కూటమి ప్రభుత్వం ఇలానే పాలన కొనసాగిస్తే 2027 లోగాని 2029 సంవత్సరంలో జరిగే సార్వత్రిక ఎన్నికలలో కూటమి ప్రభుత్వంను గద్దె దించేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. అంతేకాకుండా మాజీ ముఖ్యమంత్రి వై ఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశానూసారం కదిరి నియోజకవర్గం వైసీపీ పార్టీ సమన్వయ కర్త బి ఎస్ మాక్బూల్ అహమ్మద్ ఆధ్వర్యంలో నల్లచెరువు మండల వ్యాప్తంగా వైసీపీ పార్టీని బలోపేతం చేసేందుకు వర్గ విబేదాలను పక్కన పెట్టి స్నేహభావ సమన్వయముతో పార్టీ అభివృద్ధికి ప్రతి ఒక్క నాయకుడు ముందుకు రావాలన్నారు. అనంతరం పి కొత్తపల్లి వైసీపీ పార్టీ కుటుంభ సభ్యులతో కలిసి చంద్రబాబు షూరిటీ – మోసం గ్యారెంటీ క్యూ ఆర్ కోడ్ పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి రమణారెడ్డి,పి.కొత్తపల్లి గ్రామ కన్వీనర్ వీరారెడ్డి,మాజీ సర్పంచ్ లు నరసింహారెడ్డి,సీనియర్ నాయకులు పోరెడ్డి వెంకట రెడ్డి, మాజీ సర్పంచ్ సూర్యనారాయణ రెడ్డి,కే. పూలకుంట సర్పంచ్ యూసుఫ్, మండల జనరల్ సెక్రటరీ లు లక్ష్మీపతి, సలీం, ఎస్టీ సెల్ కాన్స్టెన్సీ కన్వీనర్ హైటెక్ రమణ,మాజీ సింగిల్ విండో డైరెక్టర్ ఆదిమూర్తి,ట్రేడ్ యూనియన్ కన్వీనర్ ఖాదర్ వలి,నల్లచెరువు మండల గ్రామ కన్వీనర్ జేసిబి సూర్యశేఖర్ రెడ్డి,మండల సెక్రటరీ కృష్ణమూర్తి,వైసీపీ నాయకులు ఇర్ఫాన్,మన్విత్, నందు, లక్ష్మి నరసారెడ్డి, పోలేపల్లి రాజారెడ్డి,ఆంజనేయులు, జయచంద్రారెడ్డి, నాగభూషణ, రమేష్ నాయక్, రామాంజులు నాయక్, పక్కిర్ రెడ్డి,శంకర్ రెడ్డి, సుబ్బారెడ్డి,లోక్ నాథ రెడ్డి,నజీర్, మహబూబ్ భాష,వెంకటరమణ మరియు వైసీపీ పార్టీ కార్యకర్తలు,వైసీపీ కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## నివాసం ఉంటున్న ప్రజలను గుర్తించి ఆస్థి కార్డులు మంజూరు

**తనకళ్ళు,జులై 30(మనంన్యూస్ ):** కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న స్వామిత్వ కార్యక్రమంలో భాగంగా గ్రామాల్లోని గ్రామ కంఠంలో గల ఇళ్ళు మరియు ఇళ్ళ స్థలాలకు వాటి యొక్క నిజమైన హక్కు దారులను గుర్తించి వారికి వారి యొక్క ఆస్తికి సంబంధించిన అన్ని వివరాలు తెలిపేలా ఆస్తి కార్డులు ఇవ్వడంపై బుధవారం గ్రామాల పంచాయతీ కార్యదర్శులకు, ఇంజనీరింగ్ అసిస్టెంట్ లకు మరియు గ్రామ సర్వేయర్లకు తనకల్లు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి కె. రామా నాయక్ మరియు ఉప మండల పరిషత్ అభివృద్ధి అధికారి కె. మురళి శ్రీనివాస్ ఆధ్వర్యంలో శిక్షణా కార్యక్రమం నిర్వహించడం జరిగింది.



## ఆర్యవైశ్య మణిమకుటం ఢిల్లీ సీఎం రేఖా గుప్త..

- ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్యవైశ్య యువజన సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానం..
- సీఎం రేఖా గుప్త సేవలు కొనియాడిన ఆర్యవైశ్య యువజన సంఘం అధ్యక్షులు దూపకుంట్ల శబరి వరప్రసాద్



**అనంతపురం, జులై 30 మనంన్యూస్ :** ఆర్యవైశ్య తొలి మహిళా ముఖ్యమంత్రిగా ఎన్నికై రాష్ట్ర ప్రభుత్వాన్ని సమర్థవంతంగా నడిపిస్తూ సీఎం రేఖ గుప్తా అద్భుతమైన పాలన అందిస్తున్నారని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్యవైశ్య యువజన అధ్యక్షులు దూపకుంట్ల శబరి వరప్రసాద్ అన్నారు. రాష్ట్ర ఆర్య వైశ్య యువజన సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఢిల్లీ ముఖ్యమంత్రి రేఖ గుప్తా సేవలను కొనియాడుతూ.. ఆమెను ఆర్యవైశ్య యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు శబరి వరప్రసాద్, ప్రధాన కార్యదర్శి అత్తులూరి కృష్ణ కిరణ్, ఆంధ్రప్రదేశ్ బిజెపి యువమోర్చా అధ్యక్షులు మిట్ట వంశీ లు ఘనంగా సన్మానించారు. ఆర్యవైశ్యుల మణిమకుటం రేఖా గుప్త అని.. ఆమె స్ఫూర్తితో ఆర్యవైశ్య మహిళలు రాజకీయరంగంలో కూడా రాణించాలని శబరి వరప్రసాద్ పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర యువజన సంఘం 26 జిల్లాల అధ్యక్షులు సభ్యులు పాల్గొన్నారు.



## ప్రగతి పాఠశాలలో ఘనంగా పసుపు రంగు దినోత్సవ వేడుకలు

**పెనుకొండ జులై 30 మనంన్యూస్ :** పట్టణ పరిధిలోని ప్రగతి పాఠశాలలో బుధవారం నర్సరీ,ఎల్కేజీ మరియు యూకేజీ విద్యార్థులు ఘనంగా పసుపు రంగు దినోత్సవ వేడుకలలో పాల్గొన్నారు.ప్రతి చిన్నారి పసుపు రంగు దుస్తులు ధరించి,పసుపు రంగు బొమ్మలు మరియు పసుపు రంగులో ఉన్న పండ్లను తీసుకొచ్చారు. ఈ కార్యక్రమం కరస్పాండెంట్ యు శ్రీనివాసులు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... పసుపు రంగు ప్రాధాన్యతను చిన్నారులకు వివరించారు. పసుపు రంగు దినోత్సవం విద్యాసంస్థలలో పిల్లలచే జరుపుకొనే కార్యక్రమం అని, పసుపు రంగు ఆనందం, శక్తి మరియు ఆశావాదానికి చిహ్నంగా భావిస్తారన్నారు. పసుపు రంగు శుభసూచికమని, ఇలాంటి రంగుల దినోత్సవాలు జరపడం ద్వారా ఇలాంటి రంగుల దినోత్సవాలు జరపడం ద్వారా పిల్లలు రంగులను చాలా సులువుగా నేర్చుకుంటారని తెలిపారు. కార్యక్రమంలో డైరెక్టర్లు, ప్రిన్సిపాల్,ఉపాధ్యాయులు, తల్లితండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.




## కుంచిటిగర సముదాయం భవనం నిర్మాణం కోసం రూ 5 లక్షలు విరాళం ప్రకటించడం అభినందనీయం

### త్వరలోనే ఎమ్మెల్యే రాజుకు ఘన సన్మానం - కుంచిటిగర సంఘం నాయకుడు కెఎన్ పల్లి సురేష్



**మడకశిర,జులై 30,మనంన్యూస్:** మడకశిర కుంచిటిగర సంఘం ఆధ్వర్యంలో చేపట్టిన మడకశిర పట్టణ సమీపంలోని, బేగార్లపల్లి క్రాస్ సమీపంలో నిర్మాణంలో ఉన్న కుంచిటిగర సముదాయ భవనం(కళ్యాణ మండపం)పూర్తి చేసేందుకు తన వంతు బాధ్యతగా ఎమ్మెల్యే,టీటీడీ పాలకమండలి సభ్యులు ఎంఎస్ రాజు రూ 5 లక్షలు విరాళం ప్రకటించడం అభినందించదగ్గ విషయమని గుడిబండ మండలం కెఎన్ పల్లి గ్రామానికి చెందిన కుంచిటిగర సంఘం నాయకుడు,తెలుగుదేశం పార్టీ రాష్ట్ర రైతు అధికారప్రతినిధి కె ఎన్ పల్లి సురేష్ తెలిపారు.బుధవారం విలేకరులతో ఆయన మాట్లాడుతూ మండల కేంద్రమైన గుడిబండలో ఇటీవలే జరిగిన సింగల్ విండో అధ్యక్ష,డైరెక్టర్ ల ప్రమాణస్వీకారోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే సభలో మాట్లాడుతూ కుంచిటిగర సముదాయ భవనం నిర్మాణంనకు తనవంతు బాధ్యతగా రూ 5లక్షలు విరాళం ప్రకటించిన విషయం తెల్సిందేనన్నారు.అదే విదంగా మడకశిరలో కుంచిటి వక్కలిగర ఆరాధ్య దైవమైన శ్రీ కెంపేగౌడ విగ్రహం ఏర్పాటు చేయనున్నట్లు ఎమ్మెల్యే ప్రకటించడం హర్షించ దగ్గవిషయమన్నారు.తాము ఏ ఒక్కరు కూడా ఎమ్మెల్యేను ఇంతవరకు విరాళం అడకపోయినప్పటికి నియోజకవర్గంలో అత్యధిక శాతం జనాభా కలిగిన కుంచిటిగర సముదాయ భవనం నిర్మాణంనకు తనవంతు బాధ్యతగా రూ 5లక్షలు విరాళంతో పాటు శ్రీ కెంపేగౌడ విగ్రహం ఏర్పాటుకు కృషి చేస్తానని ప్రకటించడం ఈ నేపథ్యంలో మంచి శుభ పరిణామంనని కె ఎన్ పల్లి సురేష్ తన ఆనందం వ్యక్తం చేసారు. త్వరలోనే మడకశిరనియోజక వర్గంలోని కుంచిటి వక్కలిగ సోదరులు ఆధ్వర్యంలో ఎమ్మెల్యే రాజుకు ఘన సన్మాన కార్యక్రమం నిర్వహించనున్నట్లు సురేష్ తెలిపారు.

# నసనకోటలో ఉచిత గుండె వైద్య శిబిరం

### ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మకు గ్రామస్తుల అభినందనలు



**చెన్నేకొత్తపల్లి జూలై 30 మనం న్యూస్ :** రాప్తాడు నియోజకవర్గం శాసన సభ్యురాలు పరిటాల సునీతమ్మ ఆదేశాలతో బుధవారం అనంతపురం మార్క్ ఆసుపత్రి వైద్య బృందం రామగిరి మండలం నసనకోట గ్రామ పంచాయతీ సచివాలయం నందు ఉచిత గుండె వైద్య శిబిరం నిర్వహించారు. రామగిరి మండల తెలుగుదేశం పార్టీ నాయకులు, కీర్తిశేషులు పరిటాల రవీంద్ర చిత్రపటానికి పూలమాలలు వేసి వైద్య శిబిరం ప్రారంభించడం జరిగింది. ఈ వైద్య శిబిరంలో 139 మంది వైద్య పరీక్షలు చేయించుకోవడం జరిగింది. ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ సామాన్య ప్రజల ఆరోగ్యానికి ప్రాధాన్యతనిస్తూ , సమాజంలోని వ్యక్తుల అవసరాలను తీర్చడానికి స్వచ్ఛందంగా చేసే సహాయం, విద్య, ఆరోగ్యం, పర్యావరణం, సామాజిక సమస్యల పరిష్కారంలో సహాయం చేయడం వంటి అనేక రూపాల్లో ఉండవచ్చు సమాజ సేవ చేయడం ద్వారా ప్రజలు తమ చుట్టూ ఉన్న సమాజానికి ఉపయోగ పడతారు. సానుకూల మార్పులను తీసుకు రావడానికి కృషి చేస్తారు, సమాజ సేవ ద్వారా ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడతాయి అలాగే సమాజం అభివృద్ధి చెందుతుంది .ఇలాంటి మహోన్నత కార్యక్రమాలను నిర్వహించిన ఎమ్మెల్యేకు ప్రజలు ప్రత్యేక కృతజ్ఞతలు



తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రామగిరి మాజీ జెడ్పిటిసి రామ్మూర్తి నాయుడు, రామగిరి మండల యువత అధ్యక్షులు లింగ శ్రీధర్ నాయుడు, సామాజిక సేవా కార్యకర్త డాక్టర్ రామ్మోహన్ చౌదరి, పేరూరు అప్పర్ పెన్నార్ నీటి సంఘం అధ్యక్షులు లక్ష్మీనారాయణ రెడ్డి, నసనకోట ఉప సర్పంచ్ జేష్ఠ గంగాధర్, గ్రామ కమిటీ అధ్యక్షులు లింగన్న, సుధాకర, కాంత స్వామి, రాము, రామలింగ ,ప్రసాద్ ,నసనకోట పంచాయతీ యూత్ టీం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## రొళ్లలో బాబు షూరిటీ - మోసం గ్యారంటీకి అనూహ్య స్పందన : జడ్పీటీసీ అనంతరాజు

**రొళ్ల,జులై 30,మనంన్యూస్:** మండల కేంద్రమైన రొళ్లలో వైసీపీ అధ్వర్యంలో బుధవారం చేపట్టిన బాబు షూరిటీ – మోసం గ్యారంటీ కార్యక్రమానికి ప్రజల నుంచి అనూహ్య స్పందన లభించిందని స్థానిక జడ్పీటీసీ బి.అనంతరాజు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ మంత్రి ఎచ్.బి.నరసే గౌడ్,మడకశిర ఇంచార్జి ఈరలక్కప్ప తదితరులు హాజరయ్యారు. వైయఽ ఆర్‌సీపీ అధినేత వైయస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు బుధవారం మండల కేంద్రమైన రొళ్లతో పాటు,పంచాయతీ కేంద్రమైన హులికుంట గ్రామాల్లో బాబు ష్యూరిటీ–మోసం గ్యారెంటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్పీటీసీ మాట్లాడుతూ వైయస్ఆర్‌సీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి వజ్ర భాస్కర్ రెడ్డి ఆదేశాల మేరకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా చంద్రబాబు మోసా పూరిత హామీలను తెలియజేస్తూ, క్యూ ఆర్ కోడ్ ను స్కాన్ చేయించి చంద్రబాబు చేసిన మోసాలను ప్రజలకు వీడియో రూపంలో వివరించడం జరిగిందన్నారు. అధికారంలోకి



వచ్చేందుకు చంద్రబాబు అనేక హామీలు ఇచ్చి,తీరా అధికారంలోకి వచ్చాక మోసంచేశారనిఅయనమండిపడ్డారు.కార్యక్రమంలోసత్యసాయి జిల్లా మహిళ విభాగఅధ్యక్షురాలునాగమణి,మండలకన్వీనర్‌నరసింహారెడ్డి, నియోజక వర్గం యువజనవిభాగంఅధ్యక్షులుశేషాద్రి, ఎంపీటీసీలు, గ్రామ సర్పంచులు, సోషల్ మీడియాకార్యకర్తలు,గ్రామప్రజలు,పార్టీ అనుబంధ కమిటీలు, పాల్గొన్నారు.

# సంక్షేమానికి కీర్తి కిరీటం చంద్రబాబు



**రాయదుర్గం జూలై 30 మనంన్యూస్ :** ఆర్థికంగా చితికిపోయిన రాష్ట్రానికి చంద్రబాబు నాయకత్వం ఎంత అవసరమో ప్రజానీకం గుర్తు తెరిగిందని శాసనసభ్యులు కాలవ శ్రీనివాసులు పేర్కొన్నారు. ప్రజలు ఆయన నాయకత్వాన్ని అభినందిస్తున్నారని, సంక్షేమ పథకాలతో ఆనంద స్తున్నారని స్పష్టం చేశారు. రాయదుర్గం పట్టణంలో బుధవారం సాయంత్రం ఆయన 26వ వార్డులో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కీలక సమయంలో కూటమి అధినేత చంద్రబాబు రాష్ట్ర ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించి నిరంతరం రాష్ట్ర అభివృద్ధి కోసం శ్రమిస్తున్నార న్నారు. ప్రతి కుటుంబానికి పెద్దదిక్కుగా ఆయన వ్యవహరిస్తూ ఆర్థిక చేయూత నందిస్తున్నారన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాల్లో ఏదో ఒక రూపంలో పేద కుటుంబానికి లబ్ధి చేకూరు తుందన్నారు. ఆయన నాయకత్వంలో నదు స్తుండటం తనకు ఎంతో ఆనందాన్ని ఇస్తుం దన్నారు. సంక్షేమానికి ఆద్యుడు తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు స్వర్గీయ నందమూరి తారక రామారావు కాగా... కీర్తి కిరీటం అందుకుంటున్న వ్యక్తి చంద్రబాబేనని వెల్లడించారు. నిత్యం ప్రజా సంక్షేమం గురించి ఆలోచిస్తూనే... రాష్ట్ర అభివృద్ధికి అవసరమైన ప్రణాళికల రూపకల్పనపై ఆయన తీసుకుంటున్న చర్యలు అమోఘం



అన్నారు. 2029బి 2047 లో రాష్ట్ర ప్రగతికి మైలురాళ్లను నిర్దేశిస్తూ ఆ దిశగా పునాదులు వేస్తున్నారన్నారు. మరో 15 ఏళ్ల పాటు చంద్రబాబు నాయకత్వంలో రాష్ట్రం అభివృద్ధి బాటలో పయనిస్తుందని కాలవ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు పసుపులేటి నాగరాజు, వార్డు ఇంఛార్జీ ఇనాయత్ బాషా, ఖలందర్, జీలాన్, జమీల్ ఖాన్, బండి చిన్న, పూజారి శివ ,కరెన్న తదితరులు పాల్గొన్నారు.

# మానవ అక్రమ రవాణాను అంతమొందించాలి


మానవ అక్రమ రవాణాపై పోస్టర్లు విడుదల చేసిన ఏడిఎం హెచ్.ఓ డాక్టర్. అనుపమ జేమ్స్



**అనంతపురం జులై 30 మనం న్యూస్ :** మానవ అక్రమ రవాణకు వ్యతిరేకంగా ప్రపంచ దినోత్సవాన్ని పురస్కరించుకుని బుధవారం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయంలో అడిషనల్ వైద్య ఆరోగ్య శాఖ అధికారిణి డాక్టర్ అనుపమ జెమ్స్ పోస్టర్లు విడుదల చేసారు.ప్రపంచవ్యాప్తంగా అక్రమ రవాణాకు వ్యతిరేకంగా గుర్తింపు పొందిన ప్రపంచ దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రజల్లో అవగాహన పెంచే లక్ష్యంతో యాక్షన్ ఎగైనెస్ట్ ట్రాఫికింగ్ అండ్ సెక్సువల్ ఎక్స్ప్లాయిటేషన్ అఫ్ చిల్డ్రన్ ఇండియా ఆంధ్ర ప్రదేశ్ చాప్టర్, హెల్ప్ సంస్థ,రిడ్స్ సంస్థలు సంయుక్తంగా రూపొందించిన ప్రత్యేక పోస్టర్‌ను ఆమె విడుదల చేశారు. ఈ సందర్భంగా అనుపమ జెమ్స్ మాట్లడుతూ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర పోలీస్ శాఖ రాష్ట్రం లో మానవ అక్రమ రవాణాను అంతమొందించడంలో న్యాయ వ్యవస్థ, పోలీసు వ్యవస్థలు కీలకపాత్ర పోషిస్తున్నా యన్నారు. “మానవ అక్రమ రవాణా ఒక సామా జిక సమస్య మాత్రమే కాదని, ఇది సుస్థిరమైన ఆర్గనైజ్డ్ క్రైమ్ అన్నారు. దీనికి వ్యతిరేకంగా కఠినమైన చట్టాలను అమలు చేయడం, ఇంటెలిజెన్స్ ఆధారిత విచారణలు జరిపి నింది తులను పట్టుకోవడం ఎంతో అవసరమన్నారు. ఇందుకు భాదితులతో పాటు సమాజం లోని ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు..సిపిఎం వెంకటరత్నం మాట్లాడుతూ మానవ అక్రమ రవాణా నిరోధకం తో పాటు బాధితుల హక్కులు, గౌరవం, నష్టపరిహారం, మానసిక వైద్యంతో పాటు వారికీ జాప్యం లేకుండా పునరావాసం కల్పిం చడం ముఖ్యమన్నారు.ఈ సందర్భంగా విడుదల చేసిన పోస్టర్‌లో “అక్రమ రవాణాను అరికట్టటానికి ప్రతి పోలీస్ అధికారులు, న్యాయవాదులు, సామాజిక కార్యకర్తలు కలసి పనిచేయాల్సిన బాధ్యత ఉందన్నారు. చట్టాన్ని అమలు చేయడంలో సాంకేతికతను వినియోగించడం, వివిధ జిల్లాలు, రాష్ట్రాలతో పాటు దేశాలు, ఏజెన్సీల మధ్య సమన్వ యం పెంపొందించటం అవసరం అన్నారు. ఆర్థిక లావాదేవీలను గమనించి నెట్‌వర్క్‌లను ఛేదించటం వంటి చర్యలపై దృష్టి పెట్టాలన్నారు. రిడ్స్ ప్రాజెక్ట్ డైరెక్టర్ కిష్టప్ప మట్లాడుతు అక్రమ రవాణా రహిత సమాజాన్ని నిర్మించేందుకు ప్రజల్లో అవగాహన కల్పించేందుకు తమ రీడ్స్ సంస్థ ఈ నెల 30 న జిల్లా వ్యాప్తంగా ప్రచార కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. డి.ఎస్. రమణ, నరేష్,అనిల్, రిడ్స్ సిబ్బంది పాల్గొన్నారు.

# చేనేత ఉత్పత్తులపై జి.ఎస్.టి. ఎత్తి వేయాలి

పార్లమెంట్ సమావేశాల్లో అనంత ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ



**అనంతపురం జులై 30 మనం బ్యూరో :** చేనేత ఉత్పత్తులపై జిఎస్‌టిని ఎత్తి వేయాలని అనంతపురం పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ కోరారు. బుధవారం జరిగిన పార్లమెంట్ సమావేశంలో ఆయన ప్రసంగించారు. రాయలసీమ ప్రాంతంలో వర్షాభావ పరిస్థితుల వల్ల పంటలు సరిగ్గా పండక పోయినా, అక్కడి ప్రజలు తమ జీవనోపాధిగా చేనేతను ఎంచుకొని, తరతరాలుగా ఆ సంప్రదాయాన్ని కొనసాగిస్తు న్నారని అన్నారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో దాదాపు 3.5 లక్షల మంది చేనేత కార్మికులు ఉన్నారని, వారిలో చాలామంది వృద్ధులు ఎంతో నిబద్ధతతో పనిచేస్తున్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేనేత కార్మికుల కోసం అనేక పథకాలు, కార్యక్రమాలు తీసుకువచ్చిందన్నారు. ముఖ్యంగా 50 ఏళ్ళ పైబడిన వారికి నెలకు రూ. 4,000 చొప్పున ‘ఎన్‌టీఆర్ భరోసా’ పెన్షన్ అందించడం జరుగు తోందన్నారు.చేనేత యూనిట్లకు 200 యూనిట్ల విద్యుత్ సబ్సిడీ ప్రకటించడం వంటి విషయాలను పార్లమెంట్‌లోఆయనప్రస్తావించారు.కేంద్ర ప్రభుత్వ సహకారం లేకుండా చేనేత రంగం నిలబడడం కష్టమని పేర్కొంటూ, కొన్ని ముఖ్యమైన సూచనలు చేశారు.చేనేత ఉత్పత్తులపై జీఎస్టీ తొలగించాల న్నారు.చేనేత చట్టాన్ని కఠినంగా అమలు చేయా లని, పవర్‌లూమ్స్‌లో చేనేత ఉత్పత్తులపై చర్యలు తీసుకోవాలన్నారు.ఆధునిక యంత్రాలపై సబ్సిడీ ఇవ్వాలని కోరారు.చేనేత కళ ద్వారా మన దేశ సంప్రదాయాన్ని నిలిపే ఈ వృత్తికి ప్రభుత్వం మరింత బలమైన మద్దతు ఇవ్వాలని కోరారు.

# వడ్డే నవీన్ కుటుంబానికి న్యాయం చేయాలి

48 గంటలైనా బాధ్యులపై చర్యలు లేకపోవడం బాధాకరం - పోలీసుల వైఖరిపై ఆగ్రహం వ్యక్తం చేసిన సిమెంట్ పోలన్న



**అనంతపురం, జులై 30 మనంన్యూస్ :** పోలీసుల వేధింపులు తట్టుకోలేక వడ్డే నవీన్ ఆత్మహత్య చేసుకోవడం బాధాకరమని, టీడీపీ కార్యకర్త వడ్డే నవీన్ కుటుంబానికి న్యాయం చేయాలని టీడీపీ నాయకులు సత్యసాయి జిల్లా వడ్డెర సంక్షేమ సంఘం ఉపాధ్యక్షుడు వడ్డే సిమెంట్ పోలన్న, వడ్డెర నాయకులు కుంచపు వడ్డే వెంకటేశులు ప్రభుత్వాన్ని కోరారు. బుధవారం నగరంలోని వడ్డెర సంక్షేమ సంఘం జిల్లా కార్యాలయంలో వారు విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తలుపుల మండలం పులిగుండ్లపల్లి గ్రామానికి చెందిన టీడీపీ కార్యకర్త వడ్డే వల్లెపు నవీన్ కుమార్‌ను తప్పుడు దొంగతన ఆరోపణలతో పోలీస్ స్టేషన్‌కు పిలిపించి, శారీరక, మానసిక హింసకు గురిచేసినట్టు ఆరోపించారు. ఈ వేధింపులు తట్టుకోలేక నవీన్ ఆత్మహత్య చేసుకోవడం హృదయవిదారకమన్నారు. ఇప్పటికీ 48 గంటలు గడుస్తున్నా బాధ్యులపై పోలీసులు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం, అక్కడి ప్రజాప్రతినిధులు మౌనం పాటించడం చాలా దురదృష్టకరమన్నారు. వడ్డెర్లను చిన్నచూపు చూడటం, అగ్రవర్ణాల పట్ల ప్రత్యేక ప్రేమ చూపుతూ రెడ్లకు మాత్రమే మద్ధతుగా పోలీసులు వ్యవహరిస్తుండటమే ఈ విషాదానికి కారణమని తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. వైసీపీ రెడ్ల నాయ కుల మాటలకు లొంగి పోలీస్ శాఖ బాధ్యతలతో న్యాయం చేయకపోవడంపై స్పష్టం చేశారు. ఈ ఘటనపై ఇప్పటికీ ఎస్పీ, డీఎస్పీ స్పందించకపోవడమే అనుమానాలకు తావిస్తోందని, వెంటనే ఎస్సైను సస్పెండ్ చేసి కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేదంటే ఐజీ, డీజీపీలను కలసి తీవ్ర స్థాయిలో పోరాటం చేస్తామని హెచ్చరించారు. ఈ విషయాన్ని సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్, హెూంమంత్రి వంగలపూడి అనిత దృష్టికి తీసుకెళ్లి బాధ్యులపై చర్యలు తీసుకునేలా చూస్తామని స్పష్టం చేశారు. సమావేశంలో వడ్డే మంజు నాథ్,వడ్డేసుధాకర్, వడ్డే రామ్మోహన్, వడ్డే బ్రహ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# బ్యాంకు దోపిడీ దొంగల ముఠా కోసం గాలింపు చర్యలు ముమ్మరం

**హిందూపురం జులై 30 (మనంన్యూస్):** హిందూపురం మండలంలోని ఎస్బిఐ బ్యాంకులో జరిగిన చోరీ ప్రాంతాన్ని చిక్కబల్లాపూర్ అడిషనల్ ఎస్పీ జగన్నాథ్, డీఎస్పీ మహేష్ తో కలిసి బుదవారం పరిశీలించారు. చోరీ జరిగిన పరిస్థితులను ఆరాతీశారు.హిందూపురం మండల పరిధిలోని తుమకుంట ఇండిస్ట్రియల్‌బ్యాంకులో సోమవారం జరిగిన చోరీ ప్రాంతాన్ని మంగళవారం జిల్లా ఎస్పీ వి.రత్న డి.ఎస్.పి కెవి మహేష్ తో కలిసి పరిశీలించారు. చోరీ జరిగినపరిస్థితులను పోలీసు అధికారులతో ఆరాతీశారు. బ్యాంకు సిబ్బందితో మాట్లాడారు.చోరీకిపాల్పడ్డముఠా సభ్యులను పట్టుకునేందుకు ఇప్పటికే క్లూస్ టీంని రంగంలోకి దింపడంతో పాటు హిందూపురం డి.ఎస్.పి కెవి మహేష్ పర్యవేక్షణలో8ప్రత్యేకపోలీస్‌బృందాలతోముమ్మరంగాలింపుచర్యలు చేపట్టారని తొందర్లోనే ఈ ముఠా సభ్యులను అరెస్టు చేస్తామని ఎస్పీ వెల్లడించారు.



# జగన్మోహన్ రెడ్డిని కలిసిన బీసీ నేత అమానుల్లా

వైఎస్ఆర్ పార్టీ కేంద్ర కార్యాలయంలో కలిసిన మండల వైసీపీ నాయకులు



**తనకళ్ళు, జులై 30 మనంన్యూస్ :** వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కేంద్ర కార్యాలయం విజయవాడలో రాష్ట మాజీ ముఖ్యమంత్రి వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైయస్ జగన్ మోహన్ రెడ్డి ని కలిసి తనకళ్ళు మండలానికి చెందిన బీసీ నాయకుడు కడపలవారిపల్లి చెందిన జీ.అమానుల్ల మరియు చిత్ర యాసిన్ మదనపల్లి బాషా అను ఇద్దరు పటాన్ని ఆయనకు అంద చేశారు.అనంతరం కదిరి సమన్వయకర్త మక్బూల్ గురించి నియో జకవర్గరాజకీయం ఎలా ఉంది అని అరా తీసినట్లు సమాచారం వెంటన మక్బూల్‌మంచివ్యక్తి , ఉత్తముడు, సౌమ్యుడు2024లో మన కదిరి నాయకులు మోసం చేయడం వల్ల ఓడిపోయాము, 2029 మక్బూల్ ని కష్టపడి మంచి మెజార్టీతో గెలిపిస్తాం అని అధినేత దగ్గర చెప్పినట్లు వారు తెలిపారు.

# అధిక ధరలకు విక్రయిస్తే చర్యలు తప్పవు

జిల్లా వ్యవసాయ అధికారి ఉమామహేశ్వరమ్మ

**బొమ్మనహల్ జూలై 30 మనంన్యూస్ :** మండలంలోని ఉద్దేహాల్ ప్రాథమిక వ్యవసాయసహకారసంఘంనుజిల్లా వ్యవసాయ అధికారి ఉమామహేశ్వరమ్మ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులకు ఉపయోగపడే ఎరువులు విత్తనాలు పురుగుమందులు ఎమ్మార్పీ ధరలకే విక్రయించాలి,అధిక ధరలకు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. తనిఖీలలో భాగంగా మండల వ్యాప్తంగా ఉన్న యూరియా నిల్వలను, కొనుగోలు ప్రక్రియలను యూరియా స్టాక్ వివరాలను పరిశీలించారు. ఈ నేపథ్యంలో బిల్ బుక్కు, స్టాక్ రిజిస్టర్ ను ధరలు పట్టికలను పరిశీలించారు.ప్రతి రైతుకు అన్ని వివరాలతో కూడిన బిల్లును కచ్చితంగా ఇవ్వాలని ఫర్టిలైజర్ వ్యాపారులకు ఆదేశించారు. యూరియాను బ్లాక్ మార్కెట్లో అమ్మిన అధిక ధరలకు అమ్మిన ఎరువులు చట్టం ప్రకారం తగిన చర్యలు తీసుకుంటామని అన్నారు.రైతులు నానో యూరియా, నానో డి ఏ పి వైపు ఆసక్తి చూపాలని కోరారు. ఒక రైతుకు మూడు బస్తాలకు మించి అమ్మకూడదని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి సాయికుమార్,సొసైటీ సిబ్బంది మరియు రైతులు, తదితరులు పాల్గొన్నారు.



## జర్నలిస్ట్ కాలనీకి త్రాగునీటి సౌకర్యం కల్పించండి

– మంత్రి సవితమ్మకు వినతిపత్రం సమర్పించిన జర్నలిస్టులు



**గోరంట్ల జూలై 30 మనంన్యూస్** : ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా ఉంటూ ప్రజా సమస్యల కోసం పరితపిస్తున్న జర్నలిస్టులకు గ్రామపంచాయతీ అధికా రులు గత కొన్నేళ్లుగా త్రాగునీటి సౌకర్యం కల్పించకపోవడంతో పాటు కాల యాపన చేస్తుండటంతోగోరంట్ల మండలంలోని జర్నలిస్టులు పి 4కార్యక్ర మానికి విచ్చేసిన రాష్ట్ర బీసీ సంక్షేమ చేనేత జౌళి శాఖా మంత్రి ఎస్ సవితమ్మ కువినతిపత్రం సమర్పించారు,గోరంట్ల పట్టణంలోని మండల కాంప్లెక్స్ సమీపంలో గతంలో జర్నలిస్టులకు ఇంటి స్థలాలు మంజూరు చేయడంతోకొంతమందిజర్నలిస్టులుఇల్లుకట్టుకొనిఅక్కడే కాపురం ఉంటున్నారు, అయితే గత నాలుగేళ్లుగా ఉంటున్న వారికి గ్రామపంచాయతీ నుండి పైప్లైన్ ఏర్పాటుచేసి త్రాగునీటి సౌకర్యం కల్పించాల్సినపాలకులు అధికారులు పట్టిం చుకోకపోవడంతో మంత్రి దృష్టికి తీసుకెళ్లారు, దీంతో వెంటనే జర్నలిస్టులకు మనం నీళ్లు ఇవ్వకపోతే ఎలా అని.. సర్పంచ్ సరోజ నాగే నాయక్నుపిలిచివెంటనేపైప్లైన్ఏర్పాటు చేసి మంచినీటి సౌకర్యం కల్పించాలని ఆదేశించారు, ఈ కార్యక్రమంలో మండల జర్నలిస్టులు పాల్గొన్నారు.

## ఖరీఫ్ పంటల సాగులో మెలకువలు

రైతులకు శిక్షణ కార్యక్రమం



**కూడేరు జూలై 30 మనంన్యూస్** : మండల పరిధిలోని స్థానిక సచివాలయంలో యాజమాన్య పద్ధతులు పాటించడం ద్వారా పెట్టుబడులు తగ్గించుకోవచ్చని ఈ సందర్భంగా ఆత్మ ప్రాజెక్ట్ డైరెక్టర్ బి పద్మలత భూసార పరీక్షాల ఆధారంగా ఎరువులు వాడకం గురించి అవగాహన కల్పించారు నేల పోషక స్థితి తెలుసుకొని ఎరువుల వాడటం వల్ల అనవసర ఖర్చు తగ్గుతుందని సూచించారు అదేవిధంగామేలైన యాజమాన్య పద్ధతులు పాటించడం ద్వారా పెట్టుబడులు తగ్గించుకోవచ్చని తద్వారా దిగుబడి పెరిగి ఆదాయం పెరుగుతుందని తెలియజేశారు. చీడపీడలను తొలిదశలోని గుర్తించి తక్కువ ఖర్చుతో నివారించుకోగల వేప కషాయాలు మొదలైన వంటి వాడటం ద్వారా చీడపీడలను సమర్థవంతంగా ఎదుర్కోవచ్చని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి శుభకర్, గ్రామ సర్పంచ్ లలితమ్మ గారు, రైతు సేవా కేంద్రం సిబ్బంది నరేష్, లక్ష్మీదేవి, మరియు రైతులు పాల్గొన్నారు.

## దివ్యాంగునికి వీల్ చైర్ వితరణ

**పుట్టపర్తి జూలై 30 మనం న్యూస్** : పుట్టపర్తికి చెందిన కిద్మత్ ఏ కల్క చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో దివ్యాంగునికి వీల్ చైర్ ను వితరణ చేశారు. పుట్టపర్తిడిఎస్పివిజయ్కుమార్చేతులమీదుగా బుధవారం డీఎస్పీ కార్యాలయం ముందు అందజేశారు. బీడుపల్లి గ్రామానికి చెందిన వెంకట నారాయణకు ఇటీవలఅనారోగ్యంతో కాలు తీసివేయడంతో వీల్ చైర్ కొనలేని స్థితిలో ఉన్న ఆయన సంస్థ సభ్యులను ఆశ్రయించగా సంస్థ అధ్యక్షులు షామీర్ స్పందించి ఈ సహాయాన్ని అందించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా సంస్థ సభ్యులను పలుకు అభినందించారు. ఈ కార్యక్రమంలో జయప్ప మారుతి గాజుల రామాంజనేయులు రాము పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# తల్లిదండ్రులను నిరాదరణకు గురి చేస్తే చర్యలు తప్పవు

– ఆర్డీవో స్థాయిలో ట్రిబ్యునల్ – జిల్లా రెవెన్యూ అధికారి మలోలా



**అనంతపురం, కలెక్టరేట్ జూలై 30 మనంన్యూస్ :** తల్లిదండ్రుల పట్ల అనుచితంగా ప్రవర్తించి వారిని ఇబ్బంది పెట్టిన చట్టప్రకారం తగు చర్యలు తీసుకుంటామని, ఆర్డీవో స్థాయిలో ట్రిబ్యునల్ ద్వారాసమస్యలపరిష్కారానికి కృషి చేస్తామని జిల్లా రెవెన్యూ అధికారిమలోలా హెచ్చరించారు. బుధవారం జిల్లా కలెక్టరేట్ లోని రెవెన్యూ భవన్ లో వయోవృద్ధులు విభిన్న ప్రతి భావంతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో తల్లిదండ్రులు వయోవృద్ధుల పోషణ సంరక్షణ చట్టం - 2007పై అవగాహన మరియు ఓరింటేషన్ కార్యక్రమం నిర్వహిం చారు.ఈ సందర్భంగా డిఆర్ఓ మాలోలా మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా స్థాయిలో తల్లిదండ్రులు మరియు వయోవృద్ధుల సంక్షేమం చట్టం - 2007 మరియు తల్లిదండ్రుల పోషణ సంరక్షణ నియమావళి 2011 పై జిల్లా సీనియర్ సిటిజెన్లు మరియు కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో జిల్లాఅధికారులకు చట్టంపై అవగా హన మరియు చట్టం అమలుపై దిశా నిర్దేశం చేయడం కోసం ఈ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా డిఆర్ఓ మాట్లాడుతూ భారతీయ సంస్కృతి సాంప్రదాయాల్లో తల్లిదండ్రు లను, పెద్దలను గౌరవించడం వారిని కంటికి రెప్పలా చూసుకో వడం నేర్పుతాయని తెలిపారు. కానీ నేటి సమా జంలో దురదృష్టవ శాత్తు మారు తున్న కాలంతో పాటు కొన్ని కుటుంబాల్లో నైతిక విలువలు సైతం మరుగునపడి వృద్ధులు నిర్లక్ష్యానికి ,అగౌరవముతో నిరాదరణకు గురవుతున్నట్లు తెలిపారు. ఇలాంటి దుస్థితిని నివారించడానికి ఈ చట్టం రూపొందించ బడిందని తెలియజేశారు. పిల్లలు తమ తల్లిదండ్రు లను దైవంతో సమానంగా చూడాల్సిన అవసరం ఉందన్నారు.అనేకకష్టాలను ఇబ్బందులను ఎదుర్కొంటూ తల్లిదండ్రులు తమ పిల్లలను పోషించి ఏ స్వార్థం లేకుండావారిని పెంచి సమాజంలో గౌరవప్రదంగా ఉండేందుకు తమ జీవితాలను త్యాగం చేసినట్లు గుర్తుంచుకోవాల న్నారు. సరైన అవగాహన రాహిత్యం లేక కొంత మంది పిల్లలు తమ తల్లిదండ్రులను సరిగా చూసు కోకపోవడం బాధాకరమైన విషయం అన్నారు. జిల్లా ప్రభుత్వ యంత్రాంగంలో అనేక సందర్భాల్లో ఎక్కువగా వృద్ధులైన తల్లిదండ్రులు తమ పిల్లల నుండి రక్షణకల్పించాలని, వేధింపుల నుండి కాపాడాలని ఫిర్యాదులు వస్తున్నాయని తెలిపారు. అలాగే కోర్టు ఉత్తర్వులు పోలీసు కేసుల నమోదు లాంటివి ఫిర్యాదులలో పేర్కొంటున్నారని తెలిపారు. కేవలం ఆస్తులు రాయించుకునేంతవరకు బాగానే ఉండి ఆ తర్వాత తమ పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నా రని తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నట్లు డిఆర్ఓ పేర్కొన్నారు.వృద్ధాప్యం అనేది ఎవరి జీవితంలోనైనా అత్యంత సున్నితమైన దశ అని ఆ సమయంలో వారి చుట్టూ ఉన్న ప్రతిదీ చాలా సున్నితంగా మారుతుంది.కాబట్టి వారు ఇష్టం లేకపోయినా జీవించడానికి ఇతర కుటుంబ వ్యక్తులపై ఆధారపడి ఉంటారని తెలిపారు. వృద్ధ తల్లిదండ్రులు తమ పిల్లలనుంచి సంరక్షణను కోరుకునేసమయంవచ్చినప్పుడు మంచి ఆరోగ్యాన్ని ఉన్నత జీవనప్రమాణాలనుఅందించాలని అలాగే వారికిఅవసరమైన గౌరవం ,ప్రేమను ఆయా కుటుంబాలలోని పిల్లలు అందించాలని సూచిం చారు. పిల్లలు తమ తల్లిదండ్రుల పట్ల చూపే ప్రేమ అనురాగాలే భవిష్యత్తు రోజుల్లో మీ పిల్లల నుంచి మీకు వస్తాయన్న విషయాన్ని మరవకూడదని తెలిపారు. తల్లిదండ్రులు వృద్ధులు వయోవృద్ధులను వారి కుటుంబాలు పిల్లలు చూసుకోకపోవడం వారిని మానసికంగా నిర్లక్ష్యంచేయడం శారీరకఆర్థికమద్దతుఇవ్వలేకపోవడం లాంటి ఘటనలు చోటుచేసుకోకుండా గతంలోనే చట్టాలు తయారయ్యాయని తెలిపారు. ప్రస్తుతం సీనియర్ సిటిజన్ సంరక్షణ లేదా రక్షణను తెలిపే చట్టాలపై క్షేత్రస్థాయిలో విస్తృతంగా ప్రచారం నిర్వహించే విధంగా చర్యలు తీసుకుంటామని డిఆర్ఓ తెలిపారు. చట్టంఅమల్లో భాగంగా జిల్లా స్థాయి కమిటీ పకడ్బందీ చర్యలుతీసుకుని వయో వృద్ధులకుతగినన్యాయంచేయడానికి కృషి చేస్తామని డిఆర్ఓ తెలిపారు. ప్రభుత్వ శాఖల్లో వయోవృద్ధులు వచ్చినప్పుడు వారిని ఆత్మీయంగా పలకరించి వారిసమస్యలనుపరిష్కరించాలని అదే విధంగా అన్ని ఆసుపత్రులలో అవసరమైన మేరకు వయోవృద్ధుల ఆరోగ్య సమస్యల ను వైద్య సేవలను అందించే విధంగా చర్యలు తీసుకోవాలని, పెన్షన్లు రేషన్ పంపిణీ సందర్భాల్లో కూడా వారిని వీలైనంతగా మానవతా దృక్పథంతో సహకరించాలని డిఆర్ఓ సూచించారు. ప్రస్తుత సమాజంలో తల్లిదండ్రుల వృద్ధుల సంరక్షణలో ఆయా కుటుంబాలు బాధ్యత వహించాల్సి ఉంటుందన్నారు. మండల స్థాయిలో కూడా అధికారులు వారి హక్కులకు భంగం కలిగించకుండా సమస్యలను పరిశీలించి వాటి పరిష్కారానికి కృషి చేయాలన్నారు. రానున్న రోజుల్లో సీనియర్ సిటిజెన్ల కోసం ప్రత్యేకంగా గ్రీవెన్స్ నిర్వహించుటకు చర్యలు తీసుకుంటామని డిఆర్ఓ తెలిపారు.ఈ సమావేశంలో అనంతపురం ఆర్డిఓ కేశవ నాయుడు, వయో వృద్ధుల సంక్షేమ శాఖ అధికారి అర్చన, డిఆర్డి ఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ శైలజ, ఏంహెచ్వో ఈబి దేవి, సీనియర్ అడ్వకేట్ నల్లప్ప, వివిధ శాఖలకు చెందిన అధికారులు పలువురు సీనియర్ సిటిజెన్లు, స్వచ్ఛంద సేవా సంస్థల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# ఔత్సాహిక పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించండి

- జిల్లా పారిశ్రామిక ఎగుమతులు, ప్రోత్సాహక కమిటీ (డిఐఈపిసి) సమీక్ష సమావేశంలో జిల్లా కలెక్టర్ టిఎస్ చేతన్
- సింగిల్ డెస్క్ పోర్టల్ ద్వారా క్రొత్త పరిశ్రమల స్థాపన
- పెండింగ్ అప్లికేషన్లను త్వరతిగతిన పరిష్కరించండి



**పుట్టపర్తి, జూలై 30 మనం న్యూస్ :** జిల్లాలో ఔత్సాహిక పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించాలని జిల్లా కలెక్టర్ టి. ఎస్. చేతన్ సంబంధిత అధికారులను ఆదేశించారు.బుధవారం కలెక్టరేట్లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ నందు జిల్లా పారిశ్రామిక ఎగుమతులు, ప్రోత్సాహక కమిటీ (డిఐఈపిసి) సమీక్ష సమావేశం జిల్లా కలెక్టర్ టి ఎస్ చేతన్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ టి.ఎస్. చేతన్ మాట్లాడుతూ... జిల్లాలో పారిశ్రామిక రంగాన్ని పటిష్టం చేసి.. విస్తృత పరిచేందుకు అన్ని అనుబంధ శాఖలు సమన్వయంతో పనిచేసి జిల్లా ఆర్థిక ప్రగతికి ఆయువు పట్టు అయిన పారిశ్రామిక రంగాన్ని.. మరింత అభివృద్ధి పథంలోకి తీసుకురావాలని సూచించారు. రాష్ట్రంలో పారిశ్రామిక పెట్టుబడుల ప్రోత్సాహకాన్ని పెంపొందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తోందన్నారు. అదే దిశగా జిల్లాలో కూడా పారిశ్రామిక రంగాన్ని మరింత పటిష్టం చేయాలన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న నూతన ఇండస్ట్రీయల్ పాలసీకి అనుగుణంగా జిల్లా ఆర్థిక అభివృద్ధికి దోహద పడేలా.. జిల్లాలో నిరుద్యోగ యువతకు ఉపాధి, ఔత్సహిక పారిశ్రామిక వేత్తలకు ప్రోత్సాహం అందివ్వనున్నట్లు తెలిపారు. కొత్తగా పారిశ్రామిక రంగంలోకి అడుగిడాలనుకున్న వారికి ఆర్థిక ప్రొత్సాహాన్ని అందించేలా బ్యాంకర్లతో సమన్వయం చేయడం జరుగుతుందన్నారు. పరిశ్రమల ప్రమోషన్ కు సంబందించి ఇంకా ఏవైనా అప్లికేషన్లు పెండింగ్ లో ఉంటే.. వెంటనే పూర్తి చేయాలన్నారు. జిల్లా స్థాయి నుండి పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో యువతకు పారిశ్రామిక పెట్టుబడులు, యూనిట్ల స్థాపణపై అవగాహన పెంపొందించాలన్నారు. సింగిల్ డెస్క్ పోర్టల్ ద్వారా క్రొత్తగా పరిశ్రమల స్థాపన కై వచ్చిన అనుమతులను సమీక్షించారు. వివిధ పరిశ్రమలకు సంబంధించి రాయితీలను మంజూరు చేయడం జరిగింది.పెట్టుబడి రాయితీ కింద 1 యూనిట్ కు రూ. 120 లక్షలు, వడ్డీ రాయితీ కింద 4 యూనిట్లకు రూ.11.91 లక్షలు మరియు విద్యుత్ రాయితీ కింద 1 యూనిట్ కు రూ. 51,950 మంజూరు చేశారు.జిల్లా లో ప్రపంచ బ్యాంకు వారి ఆర్థిక సహకారంతో కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యములో ర్యాంప్ పతకము ద్వారా వివిధ అవగాహన సదస్సులును విజయవంతగా నిర్వయించాలనికలెక్టర్ఆదేశించారు. ఈ మేరకు పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ సంబందిత వివరాలను సమావేశంలో కలెక్టర్కు వివరించగా.. ఆయా అంశాలపై సంబంధిత శాఖల అధికారులతో కలెక్టర్ సమీక్షించారు.ఈ సమావేశంలో పరిశ్రమల శాఖ జిఎంజె. నాగరాజ , జిల్లా ఫ్యాక్టరీల అధికారి రాధాకృష్ణ, ఏపీఐఐసీ జెడ్ ఏం, విద్యుత్ శాఖ ఏ ఈ, ఏపీ ఎస్ ఎఫ్ సి బ్రాంచ్ మేనేజర్ అన్సారీ, జిల్లాకల్యుషనివారణఅధికారి, డిక్కీ జోనల్ ప్రతినిధి కోలా వెంకటరమణ, తదితరులు పాల్గొన్నారు.



# రాజీవ్ కాలనీలో దేవాలయనికి పట్టా మంజూరు చేయండి

మంత్రి సవితమ్మకు వినతి పత్రం అందజేసిన రామాలయం ట్రస్ట్ కమిటీ



**గోరంట్ల జూలై 30 మనంన్యూస్ :** గోరంట్ల పట్టణంలోని రాజీవ్ కాలనీలోరామాలయ దేవాలయం నిర్మించడానికి రాజీవ్ కాలనీలో గత 20 సంవత్సరాల నుండి దేవాలయం కట్టడానికి గ్రామస్తులు 16 సెంట్లు భూమిని గుడికి వదిలారు. శ్రీ రామాలయ దేవస్థానం ట్రస్ట్ సభ్యులు దేవాలయం పేరు మీద రిజిస్టర్ చేయించారు. సర్వేనెంబర్ 282 బార్ 19 విస్తీర్ణంలో 16 సేట్లు భూమిని దేవాలయానికి పట్టా ఇవ్వాలని శ్రీరామ దేవాలయం ట్రస్ట్ కమిటీ మరియు రాజీవ్ కాలనీవాసులు కలసి బీసీ సంక్షేమం చేనేత జౌలీ శాఖ మంత్రి సవితమ్మకు వినతి పత్రం అందజేశారు ప్రభుత్వ భూమి లో దేవాలయం నిర్మించడానికి గ్రామస్తులందరూ కలిసికట్టుగా ఉండి ఆలయ నిర్మాణానికి నిర్ణయించామని మంత్రికి తెలిపారు శ్రీ రామాలయం ట్రస్ట్ చైర్మన్ మునిస్వామి వైస్ చైర్మన్ రమణప్ప ట్రెజరర్ ఆదిమూర్తి సెక్రటరీ అంజి మనోహర్ ఆలయ కమిటీ సభ్యులు రాజీవ్ కాలనీవాసులు పాల్గొన్నారు

# ట్రాన్స్ఫార్మర్లకు దొంగలు పడ్డారు

– నిద్ర అవస్థలో విద్యుత్ శాఖ అధికారులు



**కుందుర్పి, జూలై 30,మనం న్యూస్ :** మండల పరిధిలో గత ప్రభుత్వంలో ఆరు బార్డర్ చెక్ పోస్ట్ లు ఏర్పాటు చేశారు. వీటికి ప్రభుత్వం తరుపున విద్యుత్ శాఖ వారు ట్రాన్స్ఫార్మర్స్,సర్వీస్ వైర్లను అమర్చారు. బార్డర్ చెక్పోస్టులు ఏర్పాటు చేసి మూడు సంవత్సరాలు తర్వాత ప్రభుత్వం వీటిని మూసివేసింది. ప్రస్తుతం ఇవి నిరుపయోగంగా ఉన్నాయి. అయితే వీటికి ఏర్పాటు చేసిన ట్రాన్స్ఫార్మర్స్,సర్వీస్ వైర్లను దొంగలించారు. విద్యుత్ శాఖ అధికారులు మాకు సంబంధం0 లేనట్లు వ్యవహరిస్తున్నారు. వెంటనే ఉన్నత స్థాయి విద్యుత్ అధికారులు స్పందించి బార్డర్ చెక్పోస్టులలో దొంగలించబడిన విద్యుత్ పరికరాలు యధా స్థానానికి చేర్చాలని ప్రజల కోరుతున్నారు.

# ఆశ వర్కర్ల న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించాలి



**పుట్టపర్తి జూలై 30 మనంన్యూస్ :** ఆశ వర్కర్ల న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని, పీహెచ్సీలలో నెలకొన్న సమస్యలను తీర్చాలని డిమాండ్ చేస్తూ బుధవారం సత్యసాయి జిల్లా డి ఎం అండ్ హెచ్ ఓ ఫిరోజ్ బేగం కు తన కార్యాలయం ముందు పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆశా వర్కర్లకు తమ పరిధిలో లేని పనులను చేయిస్తున్నారని, సొంత మొబైల్ ను వినియోగించి ప్రభుత్వ యాప్ల ద్వారా పనులు చేయాలని సూచిస్తున్నారని, లెప్రసీ, ఎన్సీడీ సిడి సర్వేలు చేయించరాదని, విలేజ్ హెల్త్ క్లినిక్లలో ఉదయం 9 గంటల నుండి సాయంత్రం నాలుగు గంటల వరకు కూర్చోబెట్టరాదని, గుండుమల, పాముదుర్తి పీహెచ్సీలలో పెండింగ్లో ఉన్న గౌరవ వేతనాలు వెంటనే అంద జేయాలని కోరారు. ఈ సందర్భంగా శ్రీ సత్య సాయి జిల్లా ఆశా వర్కర్ల జిల్లా కోఆర్డినేటర్ త్రిలోక్నాథ్, ఆశ వర్కర్ల యూనియన్ జిల్లా అధ్యక్షులు త్రివేణి, కార్యదర్శి సౌభాగ్య, గౌరవ అధ్యక్షులు సాంబశివ, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

# రాష్ట్ర గృహనిర్మాణ, ఐ.అండ్.పిఆర్ శాఖల మంత్రి కొలుసు పార్థసారథికి ఘన స్వాగతం



**అనంతపురం జులై 30 మనంన్యూస్ప్రతినిధి :** రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార, పౌర సంబంధ శాఖల మంత్రి కొలుసు పార్థసారథి బుధవారం కళ్యాణ దుర్గం నియోజకవర్గంలో పర్యటించారు. నియోజకవర్గం పరిధిలోని కంబదూరు మండలంలో మంత్రికి ఘన స్వాగతం లభించింది. ఐ.అండ్.పిఆర్ డిఐపిఆర్ఓ ఏ.బాలకొండయ్య, హౌసింగ్ పీడీ శైలజ, స్థానిక ప్రజాప్రతినిధులు,నాయకులుమంత్రికిపుష్పగుచ్చాలుఅందజేసి ఘన స్వాగతం పలికారు. అనంతరం కర్ణాటక సరిహద్దు నుంచి కళ్యాణదుర్గంలో పలు కార్యక్రమాల్లో పాల్గొనేందుకు మంత్రి వెళ్లారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ డిఈ విజయ భాస్కర్,తహసీల్దార్బాలకిషన్,స్థానికప్రజాప్రతినిధులు,పాల్గొన్నారు.



# వాడి వేడిగా జరిగిన మున్సిపల్ కౌన్సిల్ మీటింగ్

**గుత్తి రూరల్ జులై 30 (మనం న్యూస్) :** గుత్తి పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం లోని కౌన్సిల్ హాల్ నందు అసాధారణంగా బుధవారం కౌన్సిల్ మీటింగ్ నిర్వహించారు. ఈ కౌన్సిల్ మీటింగ్ చైర్ పర్సన్ వన్నూర్ బి,మున్సిపల్ కమిషనర్ జబ్బర్ మియా ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ముందుగా మున్సిపల్ అధికారులు అజెండాను చదివి వినిపించగా కౌన్సిలర్లు అజెండా చదవడం వరకే పరిమితం అవుతున్నాయని మున్సిపాలిటీ పరిధిలో ఎలాంటి అభివృద్ధి జరగలేదని వారు మున్సిపల్ అధికారులపై మండిపడ్డారు. ముఖ్యంగా మున్సిపాలిటీ పరిధిలో కుక్కలు,కోతులు, రహదారులందు పశువులవలనప్రజలుఎన్నోఇబ్బందులుఎదుర్కొంటున్నారనికౌన్సిలర్లు ఆరోపించారు. మున్సిపల్ అధికారులు స్పందిస్తూ వాటిపై తగు చర్యలు తీసుకుంటామని సమాధానం ఇచ్చారు.కౌన్సిల్ మీటింగ్ కు రావాలా వద్దా అని ధోరణిలో కౌన్సిలర్లు హాజరవుతున్నారు. 25 మంది కౌన్సిలర్లు ఉండగా ఎనిమిది మంది మాత్రమే కౌన్సిలర్లు హాజరయ్యారు. కొందరు కౌన్సిలర్లు కౌన్సిల్ మీటింగ్ కు వచ్చిఏంప్రయోజనంతమవార్డులలో అభివృద్ధి పనులు చేయలేదంటూ ఆరోపిస్తున్నారు.అందువలన ఎందుకు మేము కౌన్సిల్ మీటింగ్ కు రావాలని వారు ప్రశ్నిస్తున్నారు.కార్యక్రమంలోకౌన్సిలర్లు,మున్సిపల్అధికారులు పాల్గొన్నారు.




# పురం అభివృద్ధి కోసం ఢిల్లీకి బాలకృష్ణ : నేడు కేంద్ర మంత్రులతో కలవనున్న ఎమ్మెల్యే

**హిందూపురం టౌన్ జులై 30 మనంన్యూస్ :** హిందూపురం: నియోజకవర్గ అభివృద్ధి కోసం ప్రముఖ సినీ నటుడు స్థానిక ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ బుధవారం ఢిల్లీ చేరుకోనున్నారు.. గురువారం కేంద్ర జాతీయ రహదారుల, రవాణా శాఖ మంత్రి అయిన నితిన్ జైరాం గడ్కరీతో కలిసి హిందూపురంకు మణిహారం లాంటి రింగ్ రోడ్డుకు నిధులు మంజూరు చేయాలని కోరనున్నారు.. ఇప్పటికే 716 జి జాతీయ రహదారి ముద్దనూరు నుంచి పులివెందుల, కదిరి,గోరంట్ల హిందూపురం కగ్గలు సమీపంలోని 544 ఈ జాతీయ రహ దారికి కలపనున్నారు. ఈ పనులు కూడా వేగంగా సాగుతున్నాయి.దీంతో అక్కడి నుంచి 28 కిలోమీటర్ల మేర రోడ్డు విస్తరిస్తూ పూలు కుంట, కొటిపి,బేవనహళ్లి, సేవ మందిరం,నుంచి పరిగి మండలంలో 544 ఈ జాతీయ రహదారికి కలిసే విధంగారోడ్డు మంజూరు చేయాలని కోరనున్నారు. అదేవిధంగాకేంద్రకార్మిక, ఉపాధి శాఖ, యువజన వ్యవహారాల, క్రీడల శాఖ మంత్రి డాక్టర్ మన్సుఖ్ మండవీయాను కలవనున్నారు. రాష్ట్రంలోనే పెద్ద పారిశ్రామిక వాడైనా తూముకుంట పారిశ్రామిక వాడలో కార్మికుల ఆరోగ్యం కోసం 30 పడకల ఆసుపత్రి నిర్మించేందుకు నిధులు మంజూరు చేయాలని కోరనున్నారు.. దీనితో పాటు హిందూ పురం పట్టణ అభివృద్ధికి కేంద్రం నుంచి వచ్చే నిధులు ఉంటే వాటిని కూడా అడగను అన్నారు.. ఎమ్మెల్యే బాలకృష్ణ ఇక్కడ ఉన్న హిందూపురం నియోజకవర్గ అభివృద్ధి కోసం పరితపిస్తుంటారు. ఒకవైపు సినిమాలు బిజీగా ఉన్న హిందూ పురం అభివృద్ధికి నిధులు తీసుకురావడంలో ఎప్పుడు ముందుంటారు. ఇప్పటికే హిందూపురంలో రోడ్డు డ్రైనేజీనిర్మాణం కోసం రూ, 92,5కోట్లు మంజూరు అయింది. అదేవిధంగా పట్టణంలో పాత పై పైన స్థానంలో కొత్త పైపులుఏర్పాటుకురూ,136కోట్లునిధులు మంజూరు అయ్యాయి.. అదేవిధంగా మురుగనీరు శుద్ధి చేసే కేంద్రంకు, నీటి సరఫరా విభాగానికి మరో రూ,108 కోట్లు,ఆహడానిధులుకిందమరోరూ,15కోట్లు నిధులు మంజూరు అయినాయి. వీటికి సంబంధించిన పనులు వచ్చే నెలలో ప్రారంభం కాను ఉన్నాయి.

# కంప్రెసర్ ఆపరేటర్ ప్రమాదవశాత్తు వ్యక్తి మృతి

**గుత్తి రూరల్ జులై 30 (మనంన్యూస్) :** గుత్తి మండల పరిధిలోని జక్కలచెరువు గ్రామం వద్ద ఉన్న పరమేష్ రెడ్డికి చెందిన కంకర మిషన్ నందు బుధవారం సాకే రఘురాం (32)అనే కంప్రెసర్ ఆపరేటర్ ప్రమాదవశాత్తు అక్కడికక్కడే మృతి చెందాడు. మృతునికి భార్య, ఒక కొడుకు ఉన్నట్లు వారు బంధువులు తెలియజేశారు.మృతుని స్వగ్రామం పుట్టపర్తి జిల్లా ముదిగుబ్బ మండలం నాగల గుబ్బల గ్రామం చెందిన వ్యక్తిగా మృతుడు బతుకుతెరువు కోసం కొన్ని నెలలుగా ఇక్కడే పని చేస్తూ అతడు కంప్రెసర్ నుంచి ఎగిరి రాళ్లపై పడటంతో అక్కడికక్కడే మృతి చెందినట్లు ఎస్సై సురేష్, ట్రైనింగ్ ఎస్సై గౌతమ్ తెలియజేశారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గుత్తి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు.



# మహాత్మా గాంధీ జ్యోతిరావు పూలే పాఠశాలలో వైద్య పరీక్షలు

వైద్యాధికారి తరుణ్ సాయి

**కుందుర్పి, జూలై 30,మనంన్యూస్ :** మండల కేంద్రంలోని మహాత్మా గాంధీ జ్యోతిరావు పూలే పాఠశాలలో వైద్యురాలు తరుణ్ సాయి, ప్రిన్సిపాల్ శ్రీనివాసులు ఆధ్వర్యంలో విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైద్య అధికారి తరుణ్ సాయి విద్యార్థులకు పరిశుభ్రత, పౌష్టిక ఆహారం, పలు ఆరోగ్య సూచనలను తెలియజేశారు. ముఖ్యనంగా దోమలు కుట్టకుండా దోమతేరాలు వాడి, డెంగ్యూ, మలేరియా, టైఫయిడ్ వంటి విష జ్వరాలు రాకుండా రక్షణ పొందాలని తెలియజేశారు. ప్రతిరోజు స్నానాలు చేసి శుభ్రంగా ఉండే దుస్తుల ధరించి శర్మ రోగాలు రాకుండా జాగ్రత్త పడాలని విద్యార్థులకు తెలియజేశారు. ఆకస్మికంగా ఏమైనా జబ్బులు వస్తే వెంటనే ఉపాధ్యాయులు ద్వారా వైద్య సిబ్బంది కి తెలియజేయాలని తెలియజేశారు.ఈ కార్యక్రమం లో ఏఎన్ఎం సుధా సుధ ఆశ వర్కర్లు పాల్గొన్నారు.



## ప్రతి హామీని టిడిపి అమలు చేయాల్సిందే

మండల వైకాపా నాయకులు



అగళి,జూలై 30 మనంన్యూస్ : రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన ప్రతి హామీని అమలు చేయాల్సిందేనని అగళి మండలం లోని రామనపల్లి పంచాయతీలో బుధవారం బాబు షూరిటీ మోసం గ్యారెంటీ కార్యక్రమంలో మండల వైకాపా నాయకులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పాటై 13 నెలలు గడుస్తున్న పథకాలు పూర్తి స్థాయిలో అమలు చేయలేదన్నారు. ఈ కార్యక్రమంలో మండల అబ్జర్వర్ సాయి లీల,మాజీ మంత్రి వర్యులు నరసేగౌడ్, మండల పార్టీ అధ్యక్షుడు స్టుడియో, మాజీ కన్వీనర్ మహేంద్రప్ప, జిల్లా ఆర్గనైజేషన్ సెక్రటరీ జయ కుమార్, మాజీ సింగిల్ విండో అధ్యక్షుడు జయరామప్ప, సర్పంచ్ లు క్రిష్ణప్ప, సరస్వతి వెంకట స్వామి, ముద్ద రాజు, ఎంపీటీసీ మంజుల సతీష్, వైస్ సర్పంచ్ లక్ష్మమ్మ సోషల్ మీడియా కన్వీనర్ సీ.కే.నారాయణ, నాయకులు తిమ్మ రాయప్ప,పవన్, గంట నాగరాజు, ఈర్నన, డ్రైవర్ క్రిష్ణ,రాజశేఖర్, శివన్న, దేవరాజు,పాండు, రవి తదితరులు పాల్గొన్నారు.

## కొనసాగుతున్న వైయస్సార్సీపి నాయకుల ముందస్తు అరెస్టులు



కళ్యాణదుర్గం జూలై 30 మనం న్యూస్ : కళ్యాణదుర్గంలో మంత్రి కొలుసు పార్థసారథి పర్యటన నేపథ్యంలో వైయస్సార్సీపి యువ నాయకులను ముందస్తు అరెస్టులు చేస్తున్న కళ్యాణదుర్గం పోలీసులు తాజాగా వైయస్సార్సీపి యువ నాయకులు షేక్షావలి టైలర్ శ్రీను లను అరెస్టు చేసిన పోలీసులు

## మండల వ్యాప్తంగా 62 నూతన పెన్షన్ల మంజూరు

నల్లచెరువు జూలై 30 మనంన్యూస్ : మండల వ్యాప్తంగా 62 నూతన సామాజిక పెన్షన్లు మంజురైనట్లు ఎంపీడీవో రంగనాథ్ గుప్తా బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. మంజూరైన పెన్షన్లను వచ్చే నెల ఒకటో తేదీన ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రజా ప్రతినిధులచే పంపిణీ చేయనున్నట్లు పేర్కొన్నారు.

## కుంచిటిగ ఒక్కలిగ సముదాయ భవన నిర్మాణానికి రూ.5 లక్షల విరాళం

ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు దాతృత్వం..

కృతజ్ఞతలు తెలిపిన అగళి మండల జడ్పిటిసి ఉమేష్



అగళి,జూలై 30 మనం న్యూస్ : మడకశిర పట్టణ సమీపం బేగార్లపల్లి వద్ద కుంచిటిగా ఒక్కలిగా సముదాయ భవన నిర్మాణం జరుగుతున్న నేపథ్యంలో మడకశిర ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు మంగళవారం తన సొంత నిధుల నుంచి తన వంతు సాయంగా ఐదు లక్షల రూపాయలు విరాళం అందిస్తానని ప్రకటిస్తూ చెక్కును అందించి దాతృత్వాన్ని చాటుకున్నారు. నియోజకవర్గం లో ఆపదలో ఉన్నవారికి ప్రమాదంలో ఆస్పత్రిలో చికిత్సలు పొందుతున్న వారికి తదితర కష్టాల్లో ఉన్న వారికి ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు ఆర్థిక సహాయం అందిస్తూ అండగా నిలుస్తు న్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజుకు అగళి మండల జెడ్పిటిసి ఉమేష్ కృతజ్ఞతలు ధన్యవాదములు తెలిపారు

# ప్రజల సమస్యలు వీరికి పట్టవా?



రాయదుర్గం జూలై 30 మనం న్యూస్ : ప్రజా వేదికలో ప్రజల సమస్యలు గాలిలో వదిలేసి గొడవలు పడడం ఏంటని, ప్రజా ప్రతినిధులు అయిండి నమ్మి ఓటు వేసి గెలిపించిన ప్రజల నమ్మకాన్ని ఓమ్ము చేస్తూ గత సంవత్సర కాలం నుండి పురపాలక అభివృద్ధి పై నిర్వహించే మున్సిపల్ కౌన్సిల్ సమావేశం ఎప్పుడు నిర్వహించిన ప్రజా సమస్యలపై చర్చించుకోవాల్సింది పోయి గొడ ఓవలతోనే ముగించడం కౌన్సిలర్లకు జరామామూలే అయిపోయింది. ప్రజలు మాత్రం వెయ్యి కళ్ళతో మా వార్డులో మా కౌన్సిలర్లు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల మేరకు అన్ని విధాల అభివృద్ధి చేస్తారని ఎదురుచూస్తున్న ఆశలు నీరుగారిపోతోందని బిఎస్పి పార్టీ రాష్ట్ర కార్యదర్శి చిందనూరు నాగరాజు విమర్శల వర్షం కురిపించారు. బుధవారం జరిగిన కౌన్సిల్ సమావేశం లో చైర్పర్సన్ పోరాళ్ళ శిల్ప, కౌన్సిలర్ల మధ్య జరిగిన మాటల యుద్ధం పై అయన ఓ ప్రకటనను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కౌన్సిల్ సమావేశం నిర్వహించాలంటే పోలీస్ బందోబస్తు ఉంటేతప్ప జరిగే పరిస్థితికి దిగజారిందన్నారు. కౌన్సిల్ సమావేశంలో ప్రజా సమస్యలపై చర్చించాల్సిన అధికారులు, మున్సిపల్ చైర్మన్, కౌన్సిలర్లు పార్టీ వార్డు సమస్యలు గాలికి వదిలేసి ఆధిపత్యమే ధ్యేయంగా చేసుకుని వ్యవహరించడం ఏమిటని ప్రశ్నించారు. రాయదుర్గం పట్టణంలో త్రాగునీటి సమస్య రోజురోజుకు పెరుగుతోంది,కార్మికుల యొక్క సమస్యలు ప్రజా వార్డు సమస్యలు పై శ్రద్ధచూపి సమానంగా ప్రభుత్వం నుండి నిధులు తెచ్చేందుకు చర్చించాల్సింది పోయి తరచూ గొడవ పడడం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధంగా వ్యవహరించడం సవాబు కాదు. అన్నారు. అతి పత్యపోరుతో ఓట్లు వేసిన గెలిపించిన ప్రజలు నష్టపోతున్నారు. ప్రజా ప్రతినిధులుగా హుందాగా ప్రవర్తించకుండా ఈ విధంగా ప్రవర్తించడంతో ప్రజలకు మీపై ఉన్న గౌరవం తగ్గుతుంది ఈ నేపథ్యంలో భవిష్యత్తులో ప్రజల్లోకి వెళ్లేందుకు ఏం మొహం పెట్టుకుని వెళ్తారు. ప్రజల్లో మీకున్న గౌరవం చులకన భావన ఏర్పడుతుంది. మున్సిపల్ కౌన్సిల్ సమావేశం వీధి గొడవలా ఉందని ఆగ్రహించారు. ప్రజలపై మక్కువ చూపుతూ ప్రజా సమస్యలు పరిష్కారమే ధ్యేయంగాప్రతి ప్రజా ప్రతినిధి, నాయకులు పనిచేయాలని అన్నారు.

## సీనియర్ జర్నలిస్టులకు పింఛన్లు మంజూరు చేసి ఆదుకోండి

రాష్ట్ర సమాచార పౌర సంబంధ శాఖ మంత్రి పార్థసారధికి వినతిపత్రం సమర్పించిన వెటరన్ జర్నలిస్టులు



అనంతపురం జూలై 30 మనంన్యూస్ప్రతినిధి : సీనియర్ జర్నలిస్టులకు పింఛన్లు మంజూరు చేసి ఆదుకోవాలని కోరుతూ వెటరన్ జర్నలిస్టులు రాష్ట్ర సమాచార పౌర సంబంధ శాఖ మంత్రి కొలుసు పార్థసారధికి వినతిపత్రం సమర్పించారు. బుధవారం మంత్రి పార్థసారధి జిల్లాలోని కళ్యాణదుర్గం నియోజకవర్గంలో పర్యటించారు. ఈ సందర్భంగా కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు ఇంటికి వచ్చిన మంత్రి పార్థసారథి ని ఉమ్మడి అనంతపురం జిల్లా వెటరన్ జర్నలిస్టుల అసోషియేషన్ ప్రధాన కార్యదర్శి టి.డి. జయరామిరెడ్డి, సభ్యులు ధర్మవరం సీనియర్ జర్నలిస్ట్ భుజంగ రావు, తాడిమర్రి వెంకటేశులు కలిసి మంత్రికి జర్నలిస్టుల సమస్యలు విన్నవించారు. ముఖ్యంగా 60 ఏళ్లకు పైబడిన వెటరన్ జర్నలిస్టులకు రు. 15వేలు చొప్పున పింఛన్లు మంజూరు చేసి ఆదుకోవాలన్నారు. మన దేశంలోని కేరళ, బీహార్, తమిళనాడుతదితరరాష్ట్రాలలోవెటరన్ జర్నలిస్టులకు ఆయా రాష్ట్రాల ప్రభుత్వాలు పింఛన్లు మంజూరుచేసిఆదుకుంటున్నాయన్నారు అదేవిధంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కూడా అమలు చేయాలని కోరారు. అలాగే వెటరన్ జర్నలిస్టులకు రాష్ట్ర వ్యాప్తంగా ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యంకల్పించాలన్నారు. వారిఆరోగ్య పరిరక్షణకు చర్యలు తీసుకోవాలన్నారు. కార్పొరేటు అస్పత్రుల్లో ఉచితవైద్యంఅందించాలన్నారు. ఎలాంటి షరతులు విధించకుండా వెటరన్ జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు మంజూరు చేసి ఇళ్ళు నిర్మించి ఇవ్వాలని కోరారు.

## జూనియర్ కళాశాలలో మాదక ద్రవ్యాల పై అవగాహన కార్యక్రమం




సింగనమల జూలై 30 మనంన్యూస్ : శింగనమల మండల కేంద్రం జూనియర్ కళాశాలలో గంజాయి మరియు మాదకద్రవ్యాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా శింగనమల జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ మాదకద్రవ్యాల వినియోగం వల్ల కలిగే శారీరక, మానసిక చట్టపరమైన ప్రభావాలపై విద్యార్థులకు సమగ్రంగా వివరణ ఇవ్వబడింది. ఎన్‌డిపిఎస్ చట్టంలోని ముఖ్య అంశాలు, శిక్షలు యువతలో మత్తుకు వ్యతిరేకంగా చైతన్యాన్ని పెంపొందించే దిశగా మార్గదర్శనం అందించారు. అలాగే ఈ కార్యక్రమంలో శక్తి యాప్ ఉపయోగం గురించి మహిళల భద్రత కోసం ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు గురించి కూడా వివరంగా తెలియజేయబడింది. అత్యవసర పరిస్థితులలో మహిళలు ఈ యాప్‌ను ఎలా ఉపయోగించాలో, పోలీస్ స్పందన ఎలా ఉంటుందో విద్యార్థులకు ప్రాక్టికల్ డెమోతో సూచించారు మహిళలపై జరుగుతున్న నేరాలు వాటిని నివారించడంలో శక్తి యాప్ పాత్ర గురించి జిల్లా ఈగల్ సెల్ ఎస్సై బి హనుమంత్ అవగాహన కల్పించడమైంది. విద్యార్థులందరూ కూడా ఎలాంటి ప్రలోభాలకు లోనూకాకుండానిబద్ధత క్రమశిక్షణమైన జీవితాన్ని అలవర్చుకోవాలని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి కవిత సూచించారు. కే సతీష్ కే ఎలిజిబెత్ జీడీకే సుప్రియ. చంద్రశేఖర్‌జి బాషా కె భాను మరియు విద్యార్థులు పాల్గొన్నారు. ఈగల్ సెల్ టోల్ ఫ్రీ నంబర్ 1972 గురించి కూడా తెలియజేసి మాదకద్రవ్యాల సమాచారం ప్రజల నుంచి స్వీకరించే విధానాన్ని వివరించారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించడమైంది. బి హనుమంతు ఈగల్ సెల్ ఇన్‌ఛార్జ్, పాల్గొన్నారు

## రాష్ట్ర బిజెపి రథసారథి పివిఎన్ మాధవ్‌ని సన్మానించిన అనంతపురం జిల్లా కిసాన్ మోర్చా కమిటీ



గుత్తి రూరల్ జూలై 30 (మనం న్యూస్) : అనంతపురం జిల్లా అధ్యక్షుడు కొనకొండ్ల రాజేష్ ఆధ్వర్యంలో బుధవారం రాష్ట్ర బిజెపి అధ్యక్షుడు పివిఎన్ మాధవ్ రాష్ట్రవ్యాప్త పర్యటనలో భాగంగా అనంతపురం జిల్లా బిజెపి కార్యకర్తల స్థానిక స్థాయి సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్రస్థాయి నాయకులు, పలువురు ఎమ్మెల్యేలు, మాజీ ఎమ్మెల్యేలు, జిల్లా బిజెపి నాయకులు , మండల అధ్యక్షులు స్థానిక బూత్ అధ్యక్షులు పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగింది ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్ మాధవ్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం చేస్తున్నటువంటి అనేక సంక్షేమ మరియు అభివృద్ధి పథకాలలో భాగంగా మన రాష్ట్ర అభివృద్ధి దిశగా తీసుకెళ్లి ప్రతి ఒక్క వ్యక్తికి సంక్షేమ పథకాలు అందే విధంగా రాష్ట్ర బిజెపి పార్టీ పనిచేస్తుందని మరియు రానున్న రోజుల్లో వికసిద్భారత్ సంకల్ప దిశగా అడుగులు వేయబోతున్నామని తెలియజేశారు. అంతేకాకుండా రాష్ట్రంలో ఉన్నటువంటి రైతు సంఘం గాని, కార్మిక సంఘం గాని, ఉద్యోగ,నిరుద్యోగ, మహిళ రంగంలో గానీ ప్రతి ఒక్కరికి అండగా ఉంటూ బిజెపి రాబోయే కాలంలో అధికార దిశగా ప్రయనిస్తుందని వెల్లడించారు. అందులో భాగంగా అనంతపురం జిల్లా కిసాన్ మోర్చా కమిటీ సభ్యులు రాష్ట్ర బిజెపి రథసారథి పివిఎన్ మాధవ్ కు రైతు నాగలి గుర్తుతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వేలమంది ప్రజలు కార్యకర్తలు, స్వచ్ఛందంగా పాల్గొని రాష్ట్ర అధ్యక్షుడికి ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.


# పరిగిలో పాత్రికేయుల నూతన కమిటీ ఏకగ్రీవంగా ఏర్పాటు



**పెనుగొండ/పరిగి జులై 30 (మనంన్యూస్) :** శ్రీ సత్య సాయి జిల్లా, పెనుగొండనియోజకవర్గం,పరిగిమండల పాత్రికేయులందరూ బుధవారం మండల కేంద్రంలో సమావేశమయ్యారు.ఈ సందర్భంగా మండల పాత్రికేయుల కమిటీని సభ్యులందరూ ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.మండల పాత్రికేయ సంఘం అధ్యక్షులుగా వి. గిరీష్ కుమార్ ( ఐ న్యూస్), గౌరవాధ్యక్షులుగా ఏ. రమేష్( ఎన్ టీవీ) ఉపాధ్యక్షులుగా సీనియర్ పాత్రికేయులు ఈ. మూర్తి, కార్యదర్శిగా హరి(ప్రజాశక్తి), సంయుక్త కార్యదర్శి గా శ్రీనివాసులు( సాక్షి), ట్రెజరర్గా శ్రీనివాసరెడ్డి( ఆంధ్ర ప్రభ) కార్యవర్గ సభ్యులుగా గిరీష్ బాబు, వెంకటేష్, ప్రశాంత్, రామకృష్ణ,చాంద్ భాష,నవీన్, మున్నా, తదితర పాత్రికేయులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా అధ్యక్షుడిగా ఎన్నికైన గిరీష్ కుమార్మాట్లాడుతూ గత 16 ఏళ్లుగా జర్నలిజం లో ఉన్న నన్ను ఏకగ్రీవంగా మండల పాత్రికేయ సంఘం అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్న సహచర పాత్రికేయ మిత్రులందరికీ ప్రత్యేక కృత్ఞతలు తెలుపుతూ ప్రతి పాత్రికేయుడు తన వృత్తి పట్ల అంకిత భావంతో ఉంటూ ప్రజలకు సేవ చేయాలన్నారు.

# ఆవులు, గేదెల యజమానుల పై కఠిన చర్యలు తీసుకుంటాం

### మున్సిపల్ కమిషనర్ హెచ్చరిక



**గుత్తి రూరల్ జులై 30 మనంన్యూస్ :** గుత్తి పట్టణం నందు గల ఆవులు,గేదెలు, ఇతర పశువుల యజమానులకు మున్సిపల్ కమిషనర్ జబ్బర్ మియా బుధవారం పట్టణం నందు విచ్చలవిడిగా ఆవులు, గేదెలు, ఇతర పశువులను వదలడం వలన పట్టణ ప్రజలకు, పాదాచార్లకు మరియు వాహనదారులకు తీవ్ర అసౌకర్యంగా ఉన్నదని పలు దఫాలుగా మున్సిపల్ అధికారులు హెచ్చరించినను మీ యొక్క ఆవులు,గేదెలు, పశువులను ప్రజలకు ఇబ్బంది కలగకుండా చూసుకోవడంలో మీరు పూర్తిగా విఫలమయ్యారు.కావున ప్రజలకు ఇబ్బంది కలిగించే విధంగా వదిలిన ఎడల మీపై పురపాలక సంఘం కమిషనర్ పోలీస్ డిపార్ట్మెంట్ వారు చర్యలు తీసుకొనబడునని హెచ్చరించడం జరిగినది.కానీ మీరు యధావిధిగా ఆవులు, గేదెలు, ఇతర పశువుల వల్ల ప్రజలకు,వాహనదారులకు తీవ్రమైన అసౌకర్యం కలిగి, ప్రమాదాలకు గురవుతున్నారు. రేపటి ఉదయం తమ పశువులను మీ ఇంటివద్దే కట్టి ఉంచుకోవలెను,లేనియెడల మున్సిపల్ చట్ట ప్రకారము సెక్షన్ 254, సెక్షన్ 255ను అనుసరించి మీపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోబడునని మరియు మీ పశువులను ఎటువంటి సమాచారం లేకుండా గోశాలకు తరలించడము జరుగునని హెచ్చరించడమైనది.

# శ్రీ కృష్ణాష్టమి వేడుకలకు ఆహ్వానం

### యాదవ సంఘం నాయకులు

**సోమందేపల్లి జూలై 30 మనంన్యూస్ :** మండల కేంద్రంలోని నక్కలగుట్ట, హిందూపూర్ రోడ్డు పక్కన స్థలంలో శ్రీ కృష్ణాష్టమి వేడుకలను శ్రీ వేణు మాధవ్ యాదవ వెల్ఫేర్ సొసైటీ సంఘం ఆధ్వర్యంలో ఆగస్టు 22 శుక్రవారం అంగరంగ వైభవంగా నిర్వహించుకోబోతున్నామని అందుకోసం బుధవారం మడకశిర నియోజకవర్గంలోనీ నీలకంఠాపురం మాజీ మంత్రి రఘు వీరారెడ్డిని, టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పే స్వామినీ, సాధారంగా ఆహ్వాన పత్రిక అందజేసే ఆహ్వానించడం జరిగింది. అదేవిధంగా సేవే మందిర్ కాంగ్రెస్ పార్టీ ఏఐ సిసి సభ్యులు కే టి శ్రీధర్నీ ఆహ్వానించడం తప్పకుండా హాజరవుతామని వారు తెలిపినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల యాదవ సంఘం అధ్యక్షులు జి మహేష్ యాదవ్, ప్రధాన కార్యదర్శి గోపాల్ యాదవ్ ,మాజీ అధ్యక్షులు శివశంకర్ యాదవ్, మాజీ కోశాధికారి ధనుంజయ యాదవ్, ప్రచార కార్యదర్శి రమేష్ యాదవ్, టీవీ9లక్ష్మీకాంత్ యాదవ్, మాజీ ఉపాధ్యక్షులు ముత్యాల యాదవ్, శివ యాదవ్, నవీన్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు



# ప్రధానమంత్రి ప్రణామ్ – పుడమికి పునరుజ్జీవనం ఇచ్చేనా?

**గార్లదిన్నె జులై 30 మనం న్యూస్ :**
వ్యవసాయ భూములలో జీవ శక్తి తగ్గిపోతోంది ,మట్టిలోని సూక్ష్మ జీవుల ఉనికి క్రమంగా క్షీణిస్తోంది, ఎరువుల ఖర్చులు రైతుకి భారం అవుతున్నాయి. ఈ పరిస్థితుల్లో ప్రకృతికి అనుకూలమైన వ్యవసాయానికి అవసరం పెరిగింది. ఆ దిశగా కేంద్ర ప్రభుత్వం తీసుకున్న ఓ కీలకమైన నిర్ణయమే – ప్రధానమంత్రి ప్రణామ్ పథకం.

ఆరంభం మరియులక్ష్యాలు:2023 జూన్ 28న కేంద్ర వ్యవసాయ శాఖ ఈ పథకాన్ని ప్రారంభించింది. దీని పూర్తి రూపం – ప్రమోషన్ ఆఫ్ ఆల్టర్నేట్ న్యూట్రియెంట్స్ ఫర్ అగ్రికల్చర్ మేనేజ్మెంట్ . ముఖ్యంగా ఈ పథకం మూడు ప్రధాన లక్ష్యాలపై దృష్టిపెడుతోంది:
రసాయన ఎరువుల వినియోగాన్ని తగ్గించడం.
సేంద్రియ, జీవ ఎరువుల వినియోగాన్ని ప్రోత్సహించడం.నేల ఆరోగ్యాన్ని మెరుగుపరచడం.గత కొంతకాలంగా దేశవ్యాప్తంగా రైతులు అధికంగా రసాయన ఎరువులపై ఆధారపడుతున్నారు,దీని వల్ల పంటల్లో తాత్కాలికంగా దిగుబడి పెరిగినప్పటికీ, మట్టిలో జీవశక్తి తగ్గిపోతోంది. దీర్ఘకాలంగా ఇది మానవ ఆరోగ్యంపైనా ప్రభావం చూపిస్తోంది. అందుకే ప్రత్యామ్నాయ ఎరువుల వైపు అడుగులు వేయాల్సిన అవసరం ఏర్పడింది.

బహుమతి విధానమే ప్రత్యేకత:ఈ పథకంలో ముఖ్యమైన అంశం – ఇన్సెంటివ్ మెకానిజం. అంటే ఏ రాష్ట్రం రసాయన ఎరువుల




వినియోగాన్ని తగ్గిస్తే, ఆ రాష్ట్రానికి కేంద్రం ఆదా అయిన సబ్సిడీలో 50% మళ్లీ గ్రాంట్గా ఇస్తుంది.అందులో 70% జీవన ఎరువులు మౌలిక సదుపాయాల అభివృద్ధికి,30% అవగాహన కార్యక్రమాలు, రైతుల శిక్షణకు వినియోగించవచ్చు.అంటే దీని ద్వారా రాష్ట్రాలకు ప్రోత్సాహం, రైతులకు ప్రత్యక్ష ప్రయోజనం, ప్రకృతికి రక్షణ అన్నీ సాధ్యపడతాయి.

ఇప్పటి వరకు పురోగతి ఎలా ఉంది? 2024 ఆగస్టు 9 నాటికి అన్ని రాష్ట్రాలు ప్రణామ్ పథకంలో చేరాయి. గోభర్ధన్ యూనిట్ల నుండి వచ్చే సేంద్రియ ఎరువులకు రూ.1500/టన్నుకు ప్రోత్సాహకం 2023లో రూ.1451.84 కోట్లు మార్కెట్ అభివృద్ధి సహాయంగా కేటాయించబడ్డాయి
యూరియా గోల్డ్ (సల్ఫర్ కోటెడ్ యూరియా) లాంటి ఉత్పత్తులు నేల పోషక లోపాలు తీర్చే లక్ష్యంతో తీసుకువచ్చారు.

పథకం అమలులో సవాళ్లు?ప్రనామ్ పథకం లక్ష్యాలు మంచి ఉద్దేశంతో రూపుదిద్దుకున్నవే. కానీ పథకం విజయవంతం కావాలంటే కొన్ని ప్రశ్నలు ఎదురవుతాయి:అన్ని రాష్ట్రాలు వాస్తవంగా ఎరువుల వినియోగం తగ్గించగలవా?బయో ఎరువుల సరఫరా, నాణ్యతపై రైతులకు నమ్మకం ఏర్పడిందా?అంతర్జాతీయ ఎరువుల దిగుమతులపై ఆధారాన్ని దేశీయంగా తగ్గించగలమా?ఈ అంశాలపై స్పష్టమైన కార్యాచరణ లేకుంటే, ఎంత మంచి పథకం అయినా ఆశించిన ఫలితాలు ఇవ్వకపోవచ్చు.

ఈ పథకం విజయవంతం కావాలంటే:రాష్ట్ర ప్రభుత్వాలు దీన్ని అత్యంత ప్రాధాన్యంగా తీసుకోవాలి,రైతులకు ప్రత్యక్ష లాభం కనబడేలా వినియోగం, అవగాహన పెరగాలి.రైతు శిక్షణ కేంద్రాలు, డెమో ప్రాజెక్టులు ఏర్పడాలి.ఐఫ్ఎంస్, ఈ–ఫ్ఎంస్ వంటి డిజిటల్ మానిటరింగ్ వ్యవస్థలు సమర్థవంతంగా అమలు కావాలి.రైతు సంఘాలు, స్వచ్ఛంద సేవా సంస్థలు, యూనివర్సిటీలను భాగస్వాములుగా మార్చాలి ఈ పథకం సేంద్రియ, ప్రకృతి వ్యవసాయ పునరుజ్జీవానికి ఊపిరినిస్తుంది. ఇది ఎరువులపై ఆధారపడే వ్యవసాయం నుంచి స్వయం సమృద్ధ వ్యవస్థల వైపు భారత వ్యవసాయం అడుగులు వేయడానికి అవకాశంగా మారాలి. ఇది కేవలం ఒక పథకం మాత్రమే కాదు ప్రకృతితో మానవుడి పునఃసంబంధానికి సంకేతం. దీని వలన రైతుకు మేలు జరుగుతుంది ,భూమి షా భవిష్యత్తు తరాలకి ఆరోగ్యం లభిస్తుంది.మట్టిలో జీవం వుంటేనే మానవాళికి జీవితం ఉంటుందనే వాస్తవాన్ని విస్మరించవద్దు.

**జి. అజయ్ కుమార్ వ్యవసాయ నిపుణులు**

# రసాభాసగా సాగిన కౌన్సిల్ సమావేశం

**– చైర్ పర్సన్...కౌన్సిలర్ మధ్య వాగ్వాదం – గొడవలు ఆపి అభివృద్ధికి అడుగులు వేయండి – ప్రజా సమస్యలపై మీకెందుకింత వివక్షా?**
**– ప్రజా సమస్యలు మీకు పట్టవా – సమస్యలకు పరిష్కారం చూపరా – ప్రజల పట్ల గౌరవంగా నడుచుకోండి**



**రాయదుర్గం జూలై 30 మనంన్యూస్ :**
పట్టణంలోని పురపాలక సంఘం కార్యాలయంలో అభివృద్ధి పై కౌన్సిల్ సమావేశాన్ని నిర్వహించారు. ఈ నేపథ్యంలో కౌన్సిల్ సమావేశం రసాభాసగా మారింది. మున్సిపల్ చైర్ పర్సన్ పోరాళ్ళ శిల్ప, కౌన్సిలర్ శ్రీనివాస్ రెడ్డి ఘాటు వ్యాఖ్యలు చేయడంపై అగ్రహానికి గురై చైర్పర్సన్ శిల్ప తన నేమ్ బోర్డు ను కౌన్సిలర్ పై విసిరేసారు.దీంతో ఇద్దరి మధ్య వాగ్వాదం ఏర్పడింది. ఈ మేరకు మిగిలిన కౌన్సిలర్లు పట్టణంలోని ఆయా వార్డుల్లో అభివృద్ధి పనులపై చర్చించాల్సింది పోయి గొడవలు పడడం ఏమిటని అన్నారు.పట్టణంలో తాగునీటి సమస్య తలెత్తకుండా చర్యలు చేపట్టాలని కొంతమంది కౌన్సిలర్లు కోరారు. ప్రజా సమస్య లపై ఏర్పాటు చేసిన ప్రజా వేదికలో ఆగ్రహానికి గురి కావడం, ఒకరిపై ఒకరు విమర్శలు వర్షం కురిపించడం మానుకుని అభివృద్ధిపై దృష్టి సారించాలని విజ్ఞప్తి చేశారు. చైర్ పర్సన్ పోరాళ్ల శిల్ప కౌన్సిలర్ల పై విరుచుకుపడం సరైన పద్ధతి కాదని,చైర్మన్గా కౌన్సిలర్లు ప్రశ్నించిన వాటికి సమాధానం చెప్పాలి, అజెండాలో పొందుపరిచిన అంశాలపై చర్చించాలే తప్ప గొడవలకు తావివ్వ కుండా సజావుగా సాగేలా చూడాల్సిన మున్సిపల్ చైర్మన్ కౌన్సిలర్లతో వాగ్వాదానికి దిగడం సరైన పద్ధతి కాదని పలువురులో చర్చనీయంసంగా మారింది. ప్రజా సమస్యలపై ఏర్పాటు చేసిన కౌన్సిల్ సమావేశంలో గత సంవత్సర కాలం నుండి గొడవలతోనే ముగుస్తుంది తప్ప, అభివృద్ధి పై చర్చించిన దాఖలాలు లేవనిప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కావున ఇప్పటికైనా ప్రజలిచ్చిన అధికారాన్ని ప్రజల కొరకు మాత్రమే ఉపయోగించాలని, పట్టణంలో ఉన్న ఆయా వార్డులో సమస్యలను తీర్చి ప్రజల రుణం తీర్చుకోవాలని ప్రజానీకం కోరుతోంది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్,మున్సిపల్ సిబ్బంది,అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# అనుమానాస్పద స్థితిలో యువకుడు మృతి



**గోరంట్ల జూలై 30 మనం న్యూస్ :**
గోరంట్ల మండల పరిధిలో ఉన్న వానవోలు పంచాయతీ గుంటుపల్లి తండాలో బుధవారం సంతోష్ నాయక్ అనే వ్యక్తి (25) అనుమానాస్పద స్థితిలో మృతి చెందిన సంఘటన వెలుగు చూసింది. మృతుని తల్లిదండ్రుల సమాచారం మేరకు దిగువ గంగంపల్లి తండాకు చెందిన సంతోష్ నాయక్ గుంటిపల్లి తండా లో ఉన్న విజయలక్ష్మితో గత నాలుగు సంవత్సరాల క్రితం వివాహం జరిగిందని అప్పటినుండి భార్యాభర్త మధ్య చిన్నపాటి గొడవలు జరిగాయని, తద్వారా భర్త అయిన సంతోష్ నాయక్ ఎక్కువ కాలం తన అత్తగారి ఇంటి దగ్గరే ఉండేవాడని, ఏమి జరిగిందో తెలియదు కానీ...బుధవారం ఉదయం తల్లిదండ్రులు అయిన మాకు ఫోన్ చేసి మాట్లాడాడని కానీ ఫోన్ చేస్తే కొద్దిసేపటికి మీ అబ్బాయి మృతి చెందాడని సమాచారం అందించారని ఇందులో మా అబ్బాయికి ఎటువంటి అనారోగ్య సమస్యలు లేవని ఉదయం మాట్లాడిన వ్యక్తి కొద్దిసేపటికి ఇలా మృతి చెందడం అనుమానాలకు దారితీస్తుందని అతని భార్య వారి కుటుంబ సభ్యులు మా కుమారున్నీ పథకం ప్రకారం హత్య చేశారని ఆరోపించారు.అనంతరం స్థానిక పోలీస్ స్టేషన్లో మృతుని తల్లిదండ్రులు తమ కుమారున్ని భార్య వారి కుటుంబ సభ్యులు తమ కుమారుని పొట్టన పెట్టుకున్నారని పోలీసులకు ఫిర్యాదు చేశారు. స్థానిక పోలీసులు మాత్రం అను మానాస్పద కేసుగా నమోదు చేస్తామని వివరణ ఇచ్చారు. బుధవారం సాయంత్రం సంతోష్ కుమార్ మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం పెను గొండకు తరలించారు. ఏది ఏమైనా పూర్తి వివరాలు పోలీసుల విచారణలో తెలియాల్సి ఉంది....

